మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | గురువారం | 14.05.2026 | సంపుటి : 01 | సంచిక : 128 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | THURSDAY | 14.05.2026 | Volume : 01 | Issue : 128 | Pages : 12 | Cost : 2/- |



Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న
ప్రజావాణి దిన పత్రిక మరియు ప్రజావాణి NEWS TV చానల్
నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )
Ph: 9440032006


## హైదరాబాద్‌లో ఊబర్ ఎక్సలెన్స్ సెంటర్

**● ఫ్యూచర్ సిటీలో ఊబర్ కార్పోరేట్ ఆఫీస్**

**● సిఎం రేవంత్‌రెడ్డితో భేటీలో సిఇవో దారా ఖోస్రోషాహి వెల్లడి**



**హైదరాబాద్,మే 13 :** హైదరాబాద్‌లో ఉబర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను విస్తరిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డికి ఉబర్ సీఈవో తెలిపారు. అమెరికా వెలుపల ఏర్పాటు చేసిన ఈ మొదటి సెంటర్‌లో 600 మంది ఇంజనీర్లు పనిచేస్తున్నారని సీఈవో వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఉబర్ కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి ఆసక్తి చూపించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జూబ్లీహిల్స్ నివాసంలో ఉబర్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దారా ఖోస్రోషాహి బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఉబర్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ మధు కన్నన్, ఉబర్ ఇండియా, సౌత్ ఆసియా ప్రెసిడెంట్ ప్రభ్‌జీత్ సింగ్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ మిగతా2లో...

## బక్రీద్ సందర్భంగా ప్రత్యేక చర్యలు



**● పశువుల అక్రమ రవాణాపై నిఘా ● రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 203 చెక్ పోస్టుల ఏర్పాటు ● ఘర్షణలు తలెత్తకుండా కఠిన చర్యలకు ఆదేశం**

**● అధికారులతో డిజిపి సివి ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్**

**హైదరాబాద్,మే 13 :**ఈ నెల 27వ తేదీన జరిగే బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించాలని పోలీస్ అధికారులను డిజిపి సివి ఆనంద్ ఆదేశించారు. అలాగే సోషల్ మీడియాలో పుకార్లు పుట్టించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. తెలంగాణలో బక్రీద్ పండుగను పురస్కరించుకుని శాంతిభద్రతల పరిరక్షణెళి లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపడుతోందని డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, పశు సంవర్ధక శాఖ సెక్రటరీ కే. ఇలంబర్తి తదితరులతో కలిసి డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడారు. ముఖ్యమంత్రి స్థాయిలో జరిగిన చర్చలు, అనంతరం ఉప ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్షా సమావేశ నిర్ణయాల మేరకు నిర్ణయాలు తీసుకున్నారు. బక్రీద్ పండుగ ఇతర పండుగల కంటే అత్యంత సున్నితమైనదని, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా రెండు వర్గాల మధ్య ఘర్షణలు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని మిగతా2లో...

## బండి భగీరథ్ అరెస్ట్ తప్పదు

**- ఆయనను రక్షించాల్సిన అవసరం మాకేముంది**

**- మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్**

**హైదరాబాద్,మే 13 :** పోక్సో కేసులో ఆరోపణలు రాగానే అరెస్ట్ చేయాలని.. చట్టం ప్రకారం నడుచుకోకపోతే ఇబ్బందులు తప్పవని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌ను తప్పకుండా అరెస్ట్ చేస్తారని తెలిపారు. బండి సంజయ్ కొడుకు పరారీలో ఉన్నట్లు తెలుస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిఖార్సైన కాంగ్రెస్ లీడర్ అని చెప్పుకొచ్చారు. మిగతా2లో...



## క్రూడాయిల్ సంక్షోభం కొనసాగితే దేశంలో చమురు ధరల పెంపు తప్పదు: ఆర్బీఐ గవర్నర్



**న్యూఢిల్లీ,మే 13 :**దేశంలో పెట్రో ధరల పెంపుపై ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు చేశారు. మిడిల్ ఈస్ట్ వార్, క్రూడాయిల్ ధరల పెరుగుదల కారణంగా దేశంలో పెట్రో ధరలు క్రమంగా పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ సంక్షోభం దీర్ఘకాలం కొనసాగితే పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయని, ద్రవ్యోల్బణం, చమురు మిగతా2లో...

## 15న ఆధారాలతో విచారణకు వస్తా...

**- పోలీసులకు బండి భగీరథ్ లేఖ**




## నీట్ పేపర్ లీక్‌లో సిబిఐ దూకుడు

**- దేశంలో ఏకకాలంలో సోదాలు**

**- ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు ప్రకటన**




## పుదుచ్చేరి సిఎంగా రంగస్వామి ప్రమాణం

**వరుసగా ఐదోసారి సిఎంగా బాధ్యతలు**

**ప్రమాణ కార్యక్రమానికి నితిన్ నబీన్ హాజర్**

**ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని**




**పుదుచ్చేరి,మే 13 :** కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా ఎన్.రంగస్వామి ప్రమాణ స్వీకారం చేశారు. లోక్ భవన్‌లో లెఫ్టినెంట్ గవర్నర్ కె. కైలాసనాథన్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. నమశ్శివాయం, మల్లాడి కృష్ణారావు కేబినెట్ మంత్రులుగా మిగతా2లో...

## విశ్వాస పరీక్షలో నెగ్గిన విజయ్

**తమిళనాడు అసెంబ్లీలో 144 మంది మద్దతు**

**విశ్వాస పరీక్షను బహిష్కరించిన డిఎంకె**

**అనాడిఎంకె చీలిక వర్గం టివికెకు అనుకూల ఓటు**

**ప్రజల విశ్వాసాన్ని కాపాడుకుంటామన్న సిఎం విజయ్**



**చెన్నై,మే 13 :** తమిళనాడు అసెంబ్లీలో సీఎం విజయ్ తన బలాన్ని నిరూపించుకున్నారు. బుధవారం జరిగిన బల పరీక్షలో 144 మంది ఎమ్మెల్యేలు అధికార టీవీకే పార్టీకి అనుకూలంగా ఓటు వేశారు. మరో 22 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. ఐదుగురు ఎమ్మెల్యేలు తటస్థంగా ఉన్నారు. మూజువాణి ఓటుకు బదులుగా స్పీకర్ సభలో ఒక్కో సభ్యుడి మద్దతు గురించి అడిగి తెలుసుకుని వారి ఓటును నమోదు చేసుకున్నారు. కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు, మిగతా2లో...

## క్రైమ్‌లో తెలంగాణ రైజింగ్

**వెల్‌డన్ రాహుల్ గాంధీ అంటూ..కెటిఆర్ ట్వీట్**



**హైదరాబాద్,మే 13 :** తెలంగాణలో ఆడబిడ్డలపై నేరాలు పెరగడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. అత్యధిక కేసులు కలిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం.. మహిళలపై నేరాల్లో దేశంలోనే అగ్రస్థానానికి చేరిందని ఆరోపించారు. తెలంగాణ మహిళలపై నేరాల రేటులో దేశంలోనే మొట్టమొదటి స్థానంలో నిలిచిందని, సైబర్ నేరాలు కూడా భారీగానే పెరిగాయని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్ ద్వారా కేటీఆర్ మండిపడ్డారు. దేశంలోని ముఖ్యమంత్రుల్లో అత్యధిక క్రిమినల్ కేసులు మిగతా2లో...

## పొదుపు సూత్రాలు తెలంగాణకు... నిధులు మాత్రం ఆంధ్రాకా ..?

**● ప్రధాని తీరుపై మండిపడ్డ కవిత**

**● భగీరథ్ పారిపోకుండా లుకౌట్ నోటీసులు ఇవ్వాలని డిమాండ్**



**హైదరాబాద్,మే 13** : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలంగాణకు వచ్చి పొదుపు సూత్రాలు చెప్పారని.. డబ్బులు మాత్రం ఏపీకి ఇచ్చారని తెలంగాణ రక్షణ సేన(టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యానించారు. బుధవారం మీడియాతో కవిత మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుటుంబ సభ్యులు ఆరోపణలు ఎదుర్కొంటున్నారని.. ప్రధాని సభా వేదికను బండి సంజయ్ పంచుకోకుంటే బాగుండేదని అన్నారు. ప్రధాని పర్యటనలో కేంద్ర మంత్రి పాల్గొనడం వల్ల ప్రజల్లోకి మిగతా2లో...

## పొదుపు బాటలో సిఎం చంద్రబాబు

**- కాన్వాయ్‌లో 50శాతం వాహనాల తగ్గింపు**

**- డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్‌తో సమావేశంలో ఆదేశాలు**



**అమరావతి,మే 13 :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచించిన ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా పర్యటనల సమయంలో తన కాన్వాయ్‌లో ఉండే వాహనాల సంఖ్యను 50 శాతం తగ్గించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించి ఇంధన పొదుపు చర్యలు చేపట్టాలని ప్రధాని మోదీ ఇటీవల సూచించిన నేపథ్యంలో మిగతా2లో...

# బక్రీద్ సందర్భంగా ప్రత్యేక చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. ఇటీవల పశువుల అక్రమ రవాణా ఘటనలు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ అమలు కోసమే ఈ వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పశువుల రవాణా విషయంలో కౌ స్లాటర్ యాక్ట్-1977, ట్రాన్స్‌పోర్ట్ యాక్ట్-1978, ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ-1960 చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో 52 అంతరాష్ట్ర చెక్ పోస్టులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 203 చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు డీజీపీ వెల్లడించారు. అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలను ముమ్మరం చేయాలని, ముఖ్యంగా రానున్న 15 రోజుల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరిగే పశువుల సంతలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. చెక్ పోస్టుల వద్ద పశువుల రవాణాకు సంబంధించిన 'ఫిట్ టు ట్రాన్స్‌పోర్టేషన్', 'ఫిట్ టు స్లాటర్' వంటి ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, పండుగ ముగిసే వరకు ఈ తనిఖీలు నిరంతరాయంగా కొనసాగాలని ఆదేశించారు. శాంతిభద్రతల విషయంలో ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని డీజీపీ హెచ్చరించారు. పశువుల రవాణాపై ఎవరికైనా అనుమానం ఉంటే పోలీసులకు సమాచారం అందించాలే తప్ప, నేరుగా రోడ్లపైకి వచ్చి ఘర్షణ వాతావరణం సృష్టించకూడదని ఖురేషీలు, గోరక్షక బృందాలకు సూచించారు. నిబంధనలు మీరి రాద్ధాంతం చేసే వారిపై అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు సస్పెక్ట్ షీట్లు కూడా ఓపెన్ చేస్తామని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు రెండువర్గాల వారితో విడివిడిగా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని కోరారు.

# నీట్ పేపర్ లీక్‌లో సిబిఐ దూకుడు

**న్యూఢిల్లీ,మే 13 :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సీబీఐ అధికారులు దర్యాప్తులో కీలక మలుపు చోటుచేసుకుంది. నీట్ యూజీ-2026 పేపర్ లీక్ కేసులో సీబీఐ తన దర్యాప్తును మరింత వేగవంతం చేసింది. ఈ కేసులో ఇప్పటి వరకు ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు సీబీఐ అధికారికంగా ప్రకటించింది. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఒకేసారి సోదాలు నిర్వహిస్తోంది. ఈ లీకేజ్ వెనుక ఉన్న ప్రధాన ముఠాను బయటకు తీసుకు రావడానికి అధికారులు కృషి చేస్తున్నారు. నీట్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారం దేశ వ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన కలిగించింది. ఈ నేపథ్యంలో సీబీఐ ప్రత్యేక బృందాలు రాజస్థాన్, హరియాణా, మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నాయి. సోదాల సమయంలో అనేక ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, డాక్యుమెంట్లు, బ్యాంక్ లావాదేవీలకు సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. సీబీఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ కేసులో ప్రశ్నాపత్రం లీక్, మధ్యవర్తుల వ్యవస్థ, భారీ మొత్తాల్లో డబ్బుల లావాదేవీలు జరిగినట్లు ప్రాథమిక ఆధారాలు లభించాయి. ఈ వ్యవహారంలో పరీక్షకు ముందుగానే కొందరు అభ్యర్థులకు ప్రశ్నాపత్రం అందించినట్లు అనుమానిస్తున్నారు. సీబీఐ అధికారులు ఇప్పటివరకు ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. వీరిలో ముగ్గురు రాజస్థాన్‌లోని జైపూర్‌కు చెందినవారు కాగా, ఒకరు హరియాణాలోని గురుగ్రామ్‌కు చెందిన వ్యక్తి. మరొకరు మహారాష్ట్ర లోని నాసిక్ ప్రాంతానికి చెందిన వారు. అరెస్టయిన వ్యక్తులు ప్రశ్నాపత్రం సేకరణ, పంపిణీ, అభ్యర్థులతో సంబంధాలు ఏర్పరచడం వంటి కీలక కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. వీరిని కోర్టులో హాజరుపరిచి కస్టడీకి తీసుకుని సమగ్రంగా విచారిస్తున్నారు. రాజస్థాన్ రాష్ట్రంలోని జమ్వా రామ్‌గడ్ ప్రాంతానికి చెందిన మంగీలాల్, దినేశ్ బివాల్ సోదరులను సీబీఐ అధికారులు బుధవారం ఉదయం అదుపులోకి తీసుకున్నారు. ఈ ఇద్దరు ఈ పేపర్ లీక్ వ్యవహారంలో ప్రధాన మధ్యవర్తులుగా వ్యవహరించినట్లు అనుమానిస్తున్నారు. వారి ఇళ్లలో నిర్వహించిన సోదాల్లో పలు డిజిటల్ ఆధారాలు, బ్యాంక్ ఖాతాల వివరాలు, అభ్యర్థుల జాబితాలు లభించినట్లు సమాచారం. వీరి ద్వారా మరికొందరు అనుమానితుల వివరాలు కూడా సీబీఐకి లభించినట్లు తెలుస్తోంది. రాజస్థాన్‌లో సోదాలు కొనసాగుతుండ గానే మహారాష్ట్రలో కూడా సీబీఐ తన దర్యాప్తును విస్తరించింది. అక్కడ ఇద్దరు మహిళలను అధికారులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ మహిళలు అభ్యర్థులు, మధ్యవర్తుల మధ్య సంబంధాలు ఏర్పరచడంలో కీలక పాత్ర పోషించినట్లు అనుమానా లు వ్యక్తమవుతున్నాయి. వీరి ఫోన్ కాల్ రికార్డులు, బ్యాంక్ లావాదేవీలు, సోషల్ మీడియా కమ్యూనికేష న్‌లను అధికారులు విశ్లేషిస్తున్నారు. ఈ వ్యవహారం అంతర్రాష్ట్ర నెట్‌వర్క్ ద్వారా నిర్వహించినట్లు సీబీఐ అధికారులు భావిస్తున్నారు. బుధవారం దేశవ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టింది. మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు సహా పలు డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకుంది. దిల్లీలోని 'జాతీయ పరీక్షల సంస్థ' (ఎన్‌టీఏ) ప్రధాన కార్యాలయాన్నీ సందర్శించి.. రద్దయిన పరీక్షకు సంబంధించిన డాక్యుమెంట్స్‌ను సేకరించింది. ఈ పరీక్షా ప్రక్రియలో పాలుపంచుకున్న అధికారులతో సీబీఐ బృందం మాట్లాడినట్లు అధికారులు తెలిపారు. ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణల నేపథ్యంలో.. ఈ నెల 3న నిర్వహించిన నీట్-యూజీ పరీక్షను ఎన్‌టీఏ రద్దు చేసిన విషయం తెలిసిందే.

# పుదుచ్చేరి సిఎంగా రంగస్వామి ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాణ స్వీకారం చేశారు. పుదుచ్చేరిలో ఐదోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఎన్.రంగస్వామి రికార్డు నెలకొల్పారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సహా పలువురు సీనియర్ బీజేపీ నాయకులు, మిత్రపక్షాల నేతలు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం మీడియాతో రంగస్వామి మాట్లాడారు. ఎన్డీయే కూటమికి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిపై మరింతగా దృష్టి సారిస్తుందని, ప్రజా సంక్షేమం కోసం అవసరమైన అన్ని పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. పుదుచ్చేరిని ప్రధాన అభివృద్ధి, పర్యాటక కేంద్రంగా మార్చనున్నట్లు కూడా ఆయన తెలిపారు. పుదుచ్చేరిని సింగపూర్‌లా అభివృద్ధి చేయబోతున్నట్లు సీఎం రంగస్వామి ప్రకటించారు. పుదుచ్చేరిలో ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంపై ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ప్రమాణ స్వీకారం చేసిన ముఖ్యమంత్రి, మంత్రులకు శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టు పెట్టారు. 'పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎన్.రం గస్వామికి అభినందనలు. అక్కడ అభివృద్ధి ప్రస్థానాన్ని బలోపేతం చేసిన అనుభవజ్ఞుడైన, సమర్థవంతమైన పరిపాలకుడిగా ఆయన తనదైన ముద్ర వేశారు. కొత్త మంత్రులు పురోగతికి దోహదపడతారని, అక్కడి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తారని విశ్వాసం వ్యక్తం చేస్తున్నాను' అని మోదీ పోస్టు చేశారు. 30 స్థానాలున్న పుదుచ్చేరి అసెంబ్లీకి ఇటీవల ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి మెజారిటీ సీట్లు గెలుచుకుంది. ఈ కూటమిలో సీఎం రంగస్వామికి చెందిన ఆల్ ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్ 12 స్థానాలు గెలుచుకోగా, బీజేపీ 4 స్థానాలను కైవసం చేసుకుంది. ఏఐఏడీఎంకే, ఎల్జేకే చెరో స్థానాన్ని దక్కించుకున్నాయి. మరోవైపు ప్రతిపక్షాలైన డీఎంకే 5 స్థానాలు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఒక స్థానం గెలుచుకున్నాయి. ఇక, విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం రెండు స్థానాలతో ఖాతా తెరిచింది.

# పొదుపు బాటలో సిఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ యంత్రాంగం కూడా దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలనే ఉద్దేశంతో ఈ ఆదేశాలు ఇచ్చారు. డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్‌తో జరిగిన సమావేశంలో సీఎం చంద్రబాబు ఈ విషయాన్ని స్పష్టం చేశారు. జిల్లా పర్యటనల్లో ముఖ్యమంత్రి కాన్వాయ్‌లో వాహనాల సంఖ్యను సగానికి తగ్గించాలని అధికారులను ఆదేశించారు. భద్రతా ప్రమాణాలను దృష్టిలో ఉంచుకుంటూనే అనవసర వాహనాల వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని సీఎం పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కాన్వాయ్‌కే పరిమితం కాకుండా మంత్రులు, ఇతర వీఐపీలు కూడా సాధ్యమైనంత తక్కువ వాహనాలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. అన్ని స్థాయిల్లో 50 శాతం వాహనాల తగ్గింపు అమలు అయ్యేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వ వ్యవస్థలో పొదుపు సంస్కృతి పెంపొందించాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. దేశ ప్రయోజనాలకు సంబంధించిన అంశాల్లో ప్రతి ఒక్కరూ ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఇంధన వినియోగం తగ్గించడం ద్వారా ఆర్థిక భారం తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పాటు అవుతుందని సీఎం తెలిపారు. కాన్వాయ్ వాహ నాల తగ్గింపుతో పాటు ప్రభుత్వ ఖర్చుల నియంత్రణ, ఇంధన పొదుపు, పరిపాలనా వ్యయాల తగ్గింపు వంటి అంశాలపై ఇప్పటికే అధికార స్థాయిలో కసరత్తు ప్రారంభమైంది. ఈ అంశాల పై రేపు(గురువారం) జరిగే కేబినెట్ సమావేశంలో విస్తృత చర్చ జరగనుండగా, మరిన్ని కీలక విధాన నిర్ణయాలను సీఎం చంద్రబా బు ప్రకటించే అవకాశం ఉంది. ప్రభుత్వ పరిపాలనలో సరళీక రణ, ఖర్చుల నియంత్రణ, వనరుల సమర్థ వినియోగం దిశగా సీఎం చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయం కీలకంగా మారింది. ప్రభుత్వ యంత్రాంగం నుంచి ప్రజలకు కూడా పొదుపు సందేశం వెళ్లేలా ఈ చర్యలు ఉపయోగపడతాయని అధికారులు భావిస్తున్నారు.

# విశ్వాస పరీక్షలో నెగ్గిన విజయ్

(మొదటి పేజీ తరువాయి)

వీసీకే, ఐయూఎమ్ఎల్ పార్టీల ఎమ్మెల్యేలు టీవీకేకు అనుకూలంగా ఓటు వేశారు. అన్నాడీఎంకేకు చెందిన పలువురు రెబెల్ ఎమ్మెల్యేలూ విజయ్‌కు మద్దతుగా నిలిచారు. ఇక డీఎంకే ఈ విశ్వాస పరీక్షను బహిష్కరించింది. పార్టీకి చెందిన 59 మంది ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. దీంతో, సభలో సభ్యుల సంఖ్య తగ్గి మ్యాజిక్ మార్కులో కూడా ఆ మేరకు కోత పడింది. ఈ క్రమంలో బలపరీక్షలో సీఎం విజయ్ సులువుగా నెగ్గారు. ఈ సందర్భంగా సీఎం విజయ్ ప్రసంగిస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వంలో అందరికీ సమాన అవకాశాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ప్రజలను నమ్ముకునే ఎన్నికల బరిలోకి దిగామని గుర్తు చేసుకున్నారు. అన్ని వర్గాలకు తమపై నమ్మకం ఉందని అన్నారు. తమను గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇక టీవీకేకు మద్దతిచ్చిన అన్నాడీఎంకే రెబెల్ ఎమ్మెల్యేల తరపున సీనియర్ నేత వేలుమణి మాట్లాడుతూ తాము ఎలాంటి మంత్రి పదవులనూ ఆశించట్లేదని అన్నారు. ప్రలోభాలు చూపించి మద్దతు కూడగట్టాల్సిన అవసరం తమకు లేదని సీఎం విజయ్ ఈ సందర్భంగా బదులిచ్చారు. తమ ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతిచ్చిన పార్టీలకు మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు. మా ప్రభుత్వం ఐదేళ్ల పాటు ఉంటుంది. లౌకిక విధానాన్ని అవలంబిస్తూ పాలన సాగిస్తాం. గత ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తాం. మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టిసారిస్తాం. అందరికీ సామాజిక న్యాయాన్ని అందించే బాధ్యత మాది' అని విజయ్ పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ఓఎస్‌డీ నియామకంపై వచ్చిన విమర్శలపై స్పందిస్తూ.. దాన్ని పునఃసమీక్షిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రికి ప్రత్యేక విధుల అధికారిగా రిక్కి రాధన్ పండిట్ వెట్రివేల్‌ను నియమించడంపై పలు పార్టీల నుంచి వ్యతిరేకత ఎదురైంది.అంతకుముందు చర్చ సందర్భంగా శాసనసభలో ఒకింత గందరగోళం నెలకొంది. అన్నాడీఎంకే అధినేత, మాజీ సీఎం పళనిసామి మాట్లాడుతూ.. విజయ్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. తమ ఎమ్మెల్యేలకు ఆయన డబ్బులు ఆఫర్ చేశారని ఆరోపించారు. బలపరీక్షకు ముందు తమ పార్టీ ఎమ్మెల్యేలను సీఎం కలవడం సమంజసం కాదని పేర్కొన్నారు. అన్నాడీఎంకే పార్టీ ఐక్యంగానే ఉందని.. తమ ఎమ్మెల్యేలంతా విజయ్‌కు వ్యతిరేకంగా ఓటేస్తారని పళనిస్వామి తెలిపారు. 'ఈ రాష్ట్రానికి రియల్ ప్రభుత్వం కావాలి. రీల్ ప్రభుత్వం కాదు. టీవీకే ప్రభుత్వానికి మెజార్టీ లేదు. మా కూటమిలోని పార్టీలు ఇప్పుడు మద్దతివ్వ డం వల్లే విజయ్ గట్టెక్కగలుగుతున్నారు. ప్రభుత్వ ఏర్పాటు కోసం ఎమ్మెల్యేల కొనుగోళ్లకు పాల్పడ్డారు. దీనివల్ల రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతింటోంది' అని ఉదయనిధి విమర్శించారు. విజయ్‌ను రాష్ట్రంలో మెజారిటీ ప్రజలు తిరస్కరించారని అన్నారు. విశ్వాసపరీక్ష సందర్భంగా అన్నాడీఎంకే మద్దతును కొనుగోలు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయని అన్నారు. ఇప్పటివరకూ డీఎంకే అమలు చేసిన పథకాలను కొనసా గించాలని కూడా డిమాండ్ చేశారు.అనంతరం బలపరీక్ష ఓటింగ్‌లో తాము పాల్గొనబోమంటూ సభ నుంచి డీఎంకే సభ్యులు వాకౌట్ చేశారు.234 శాసనసభ స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ 108 స్థానాల్లో గెలుపొందింది. ఇందులో విజయ్ రెండుచోట్ల పోటీ చేశారు. డీఎంకే 59, అన్నాడీఎంకే 47 చోట్ల గెలుపొందింది. కాంగ్రెస్ 5, పీఎంకే 4, ఐయూఎంఎల్ 2, సీపీఐ 2, వీసీకే 2, సీపీఎం 2, భాజపా 1, డీఎండీకే 1, ఏఎంఎంకే 1 చోట విజయం సాధించాయి.

# క్రూడాయిల్ సంక్షోభం కొనసాగితే దేశంలో చమురు ధరల పెంపు తప్పదు: ఆర్బీఐ గవర్నర్

(మొదటి పేజీ తరువాయి)

దిగుమతులపై ప్రభావం తప్పదని అభిప్రాయపడ్డారు.స్విట్జర్లాండ్‌లో జరిగిన స్విస్ నేషనల్ బ్యాంక్ అండ్ ద ఇంటర్నేషనల్ మానెటరీ ఫండ్ సదస్సులో సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అంతర్జాతీయంగా చమురు ధరల పెరుగుదల ప్రభావం నుంచి ప్రభుత్వం ప్రజల్ని నిరంతరం రక్షించలేదన్నారు. నిరంతరం ధరల పెరుగుదల కొనసాగితే, ప్రభుత్వం దేశంలో పెట్రో ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకునేందుకు ఎంతో సమయం పట్టదన్నారు. ఇప్పటికే చమురు ధరల్ని నియంత్రించేందుకు ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాల్ని తగ్గించిందని గుర్తు చేశారు. ఆయిల్ కంపెనీల నష్టాలను ప్రభుత్వం భరిస్తూ వస్తోందని, ధరల్ని అదుపులో ఉంచుతోందని వెల్లడించారు.అయితే, ప్రభుత్వం ఎంతకాలం ఈ పని చేయగలదనేది సందేహమన్నారు. దేశానికి చమురు అందించే హార్ముజ్ జలసంధిని ఇరాన్, అమెరికా మూసేసిన నేపథ్యంలో చమురు రవాణా జరగకుండా, సంక్షోభం తలెత్తింది. మరోవైపు దేశంలో చమురును పొదుపుగా వాడాలని ప్రధాని మోదీ ఇటీవల ప్రజలకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# హైదరాబాద్‌లో ఊబర్ ఎక్సలెన్స్ సెంటర్

(మొదటి పేజీ తరువాయి)

ప్రవీణ్ నిప్పల్లి నాగ, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి పాల్గొన్నారు. ఉబర్ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ముందుకు సాగుతామని సీఈవో ఖోస్రోషాహి స్పష్టం చేశారు. పార్కింగ్ వ్యాపారంలోకి వచ్చే అంశాన్ని పరిశీలించాలని ఉబర్ సీఈవోకి సూచించారు ముఖ్యమంత్రి. దేశం లోని ప్రముఖ నగరాల్లో పార్కింగ్ సమస్యను ఉబర్ ప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చారు సీఎం. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా మల్టీ లెవల్ పార్కింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచిం చారు. సీఎం సూచనపైన సమగ్ర అధ్యయనం చేస్తామని ఉబర్ ప్రతినిధులు తెలిపారు. వ్యాపార విస్తరణకు అన్నివిధాలుగా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని ఉబర్ ప్రతినిధులకు సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.

# 15న ఆధారాలతో విచారణకు వస్తా...

**హైదరాబాద్,మే 13 :** పేట్ బషీరాబాద్ పోలీసులకు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ ఓ లేఖ పంపించారు. బుధవారం మధ్యాహ్నం పోలీసుల ఎదుట హాజరు కావాల్సి ఉన్నప్పటికీ, వ్యక్తిగత కారణాల నేపథ్యంలో మే 15వ తేదీన విచారణకు హాజరవుతానని తన లేఖలో పేర్కొన్నారు. సిట్ అధికారులకు ఈమెయిల్‌తో పాటు అధికారిక లేఖను కూడా బండి భగీరథ పంపించారు. ఈ కేసులో విచారణకు హాజరయ్యే సమయంలో కీలక ఆధారాలు, సాక్ష్యాల తో వస్తానని ఆయన స్పష్టం చేశారు. అలాగే సిట్ అధికారుల దర్యాప్తునకు పూర్తిస్థాయిలో సహకరిస్తానని భగీరథ తెలిపారు.

ఈ కేసు దర్యాప్తులో అవసరమైన సమాచారం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. బండి భగీరథ పంపిన లేఖ ప్రస్తుతం పోలీసు వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. 15న జరగనున్న విచారణలో ఆయన సమర్పించే ఆధారాలు కీలకంగా మారే అవకాశం ఉంది. అయితే భగీరథ బెయిల్ కేసులో గురువారం 14న హైకోర్టులో విచారణ జరగాల్సి ఉంది.

# క్రైమ్‌లో తెలంగాణ రైజింగ్

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న సీఎం రేవంత్ రెడ్డి అని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ఇచ్చిన నివేదికను ఈ సందర్భంగా కేటీఆర్ ప్రస్తావించారు. 'దేశంలోనే ఏ ముఖ్యమంత్రికి లేనంతగా సీఎం/హోంమంత్రి రేవంత్ రెడ్డిపై అత్యధిక క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఆయన నాయకత్వంలో ఇప్పుడు తెలంగాణ మహిళలపై నేరాల్లో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. సైబర్ నేరాల్లో కూడా టాప్‌లో ఉంది.' అని ట్విట్టర్ (ఎక్స్)లో కేటీఆర్ పేర్కొన్నారు. వెల్‌డన్ రాహుల్ గాంధీ.. నిజంగానే తెలంగాణ రైజింగ్ అంటూ కాంగ్రెస్ నాయకత్వాన్ని వ్యంగ్యంగా అభినందించారు.

## పొదుపు సూత్రాలు తెలంగాణకు... నిధులు మాత్రం ఆంధ్రాకా ..?

(మొదటి పేజీ తరువాయి)

తప్పుడు సంకేతం వెళ్లిందన్నారు. బండి సంజయ్ కుమారుడు దేశం దాటి పోకుండా తెలంగాణ పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేయాలని కవిత అన్నారు. బండి సంజయ్ కుమారుడు తప్పు చేసినట్లు రుజువు అయితే కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆడపిల్ల జీవితం నాశనం అయ్యే విధంగా సోషల్ మీడియాలో వీడియోలు పోస్ట్ చేసిన వారిని అరెస్ట్ చేయాలని.. సోషల్ మీడియా అకౌంట్స్ బ్లాక్ చేయాలన్నారు. బాధితురాలి వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేయాల్సిన అత్యుత్సాహం బీఆర్ఎస్ పార్టీకి ఎందుకని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లపై ప్రధాని మోదీ మాట్లాడలేదని టీఆర్ఎస్ అధ్యక్షురాలు అన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ఇవ్వాలన్నారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా కోసం కేంద్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాయాలన్నారు. ఏపీ సీఎం పోలవరం పూర్తి చేయాలని కేంద్ర మంత్రిని కలిశారని.. పోలవరం ప్రాజెక్ట్‌ను 5 సార్లు సందర్శించారని తెలిపారు. కానీ తెలంగాణ సీఎం రేవంత్ ఇప్పటి వరకు ఒక్కసారి కూడా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు వెళ్లలేదని విమర్శించారు. ఏపీ నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటోందన్నారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే వాటర్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. చెక్ డ్యామ్‌లు కట్టి నీటి వనరులను సద్వినియోగం చేస్తామని తెలిపారు. ప్రధాని పర్యటనపై బీఆర్ఎస్ ఒక్క మాట మాట్లాడలేదని విమర్శించారు. ÷ఎలగణనలో ఓబీసీ కాలమ్ పెట్టాలని కవిత డిమాండ్ చేశారు. బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు సాధించడానికి దేశం మొత్తం తిరుగుతామని చెప్పారు. పోలవరం, బనకచర్లపై రిట్ పిటిషన్ వేయనున్నట్లు కవిత తెలిపారు. దీనిపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌ను కలిసి వినతి పత్రం ఇస్తామన్నారు. నీట్ లాంటి జాతీయ పరీక్ష పేపర్ల లీక్ ఘటన అంశాన్ని కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలన్నారు. విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడుకోవద్దని హెచ్చరించారు. టీఆర్ఎస్ జెండా పండుగలో తాను పాల్గొంటానని తెలిపారు. తెలంగాణ రాజకీయ శూన్యతను భర్తీ చేయడానికి తెలంగాణ రక్షణ సేన పుట్టిందని కవిత పేర్కొన్నారు.

# బండి భగీరథ్ అరెస్ట్ తప్పదు

(మొదటి పేజీ తరువాయి)

బండి సంజయ్ కుమారుడి కేసులో ఎలాంటి జాప్యం లేదని వెల్లడించారు. పోక్సో చట్టం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బండి భగీరథ్‌ను తప్పించే అవసరం తమకు లేదన్నారు. భగీరథ్ విదేశాలకు వెళ్లారని అనుకోవడం లేదని అన్నారు. మోదీని ప్రధాన మంత్రిగా మాత్రమే చూస్తామని పీసీసీ చీఫ్ అన్నారు. ప్రధాని మోదీ ఏదో ఇస్తారని అనుకుంటే ఏమీ ఇవ్వలేదని విమర్శించారు. బీజేపీలో అంతర్గత కుమ్ములాటలు ఉన్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ కంటే బీజేపీలో ఎక్కువ గ్రూపు తగాదాలు ఉన్నాయన్నారు. బండి భగీరథ్ కేసులో బాధితురాలికి న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ వెనుకంజ వేయదని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో విజయలక్ష్మికి మహిళా కమిషన్ చైర్మన్ పదవి ఇచ్చామని పీసీసీ చీఫ్ తెలిపారు. ఎవరికి వారు తెలంగాణ జాతిపిత అనుకుంటే ఎలా.. జాతిపిత అనే బిరుదు ప్రజలు ఇవ్వాలన్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు తెలంగాణ ఉద్యమంలో మొదటి నుంచి ఉన్నారని.. కవిత, కేటీఆర్ తర్వాత వచ్చారని తెలిపారు. తెలంగాణలోనూ అక్రమాలు చేయాలని బీజేపీ చూస్తోందని ఆరోపించారు. ఎవరి ఓటును వాళ్లు కాపాడుకోవాలని సూచించారు. మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌజ్‌కు పరిమితమై వ్యక్తిగత జీవితానికి అలవాటు పడ్డారన్నారు. రాష్ట్రంలో గతం కంటే ఈసారి ఎక్కువగా పంట దిగుబడి వచ్చిందని మహేశ్ అన్నారు. ధాన్యం కొనుగోలు జరుగుతోందని.. ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. గత ప్రభుత్వం చేస్తున్న అప్పులు తీర్చుతూనే అభివృద్ధి చేస్తున్నామన్నారు. బెంగాల్‌లో బీజేపీ ప్రజాస్వామ్యబద్ధంగా గెలవలేదని మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు.

# ఉపాధి హామీ కార్మికులకు 200 పని దినాలు పెంచాలి

- తెలంగాణ వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నాయిని శారధ

**రాయికల్:మే 13(ప్రజావాణి) :**ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్న వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నాయిని శారధ కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.బుధవారం రాయికల్ మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం కరపత్రాన్ని కార్మికులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ....వ్యవసాయంలోకి యంత్రాలు రావడంతో వ్యవసాయ కార్మికులకు పని దినాలు తగ్గిపోయాయని తద్వారా ఉపాధి హామీ చట్టం తప్ప మరొక మార్గం లేదని అందుకొరకే కార్మికులను ఆదుకోవడం కోసం 200 రోజుల పని దినాలు కల్పించాలన్నారు.2005 సం॥లో వామపక్ష పార్టీల పోరాట ఫలితముగా యూపీఏ మొదటి ప్రభుత్వం గ్రామీణ ఉపాధి చట్టం తెచ్చిందని,చట్టములో 100 రోజుల పని దినాలు గడ్డపార, పార,తట్టలు,టెంటు, త్రాగు నీరు, మెడికల్ కిట్,గడ్డపార సాన పట్టుటకు డబ్బులు ఫీల్డ్ అసిస్టెంట్లకు సహాయకుడిగా మేట్ల నియామకం వారికి అదనంగా కూలీ ఇప్పుడు అవి ఏవీ అమలు కావడం లేదని వాపోయారు.కొత్తవారికి జాబ్ కార్డులు ఇవ్వడం లేదని,ఊరు మారిన వారికి కార్డు మార్చడం లేదని, బిజెపి కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరును మార్చి వీబీ జీ రామ్ జీ కొత్త చట్టం తీసుకొచ్చారని, గతంలో 10శాతం రాష్ట్ర బడ్జెట్ బాధ్యత ఉంటె ఇప్పుడు 40శాతం పెంచడం 125 పని దినాలు పెంచి కూలి తగ్గించి రోజు రెండు ఫోటోలు తీయడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లాలో సుమారు 140 గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్ల నియామకం లేదని,వీరికి 3,4,5 నెలలకు ఒకసారి జీతాలు ఇవ్వడం, ఇతర రాష్ట్రాలలో గ్రామీణ రోజ్ గార్ సేవక్ పేరున నెలకు రూ.లు18వేల జీతాలు ఇస్తున్నారని,తెలంగాణ రాష్ట్రంలో కేవలం రూ.లు12 వేలు జీతం ఇస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నారని అన్నారు. ఉపాధి కార్మికులకు చేసిన డబ్బులు ఆలస్యంగా ఇవ్వడం,ఎంత దూరం వెళ్లి పనులు చేసిన రవాణా ఖర్చులు ఇవ్వకపోవడం, కార్మికులకు గాయాలు అయితే నష్టపరిహారం కూడా ఇవ్వడం లేదని,గాయముతో పని చేయని దినాలు కూలీలకు ఇవ్వడం లేదని,భీమా పథకం అమలు లేదని,పొమ్మనలేక పొగ పెట్టినట్లు ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయుటకు బిజెపి కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు.చట్టాన్ని కాపాడుటకు ఈనెల 15న అన్ని గ్రామాల్లో సమావేశాలు,నిరసనలు తెలుపాలని వీలైనంత ఎక్కువ ప్రచారముతో కార్మికులకు తెలియజేయాలని మన సంఘం పిలుపును ఇచ్చిందని,కార్మికులు సంఘటితంగా విజయవంతం చేయాలని కోరారు. కొత్త చట్టాన్ని రద్దు చేసి,పాత చట్టములో ఉన్న హక్కులు అమలు పరుచాలని,200 రోజులు పని దినాలు పెంచాలని, కూలీలకు కనీస వేతనం రూ.లు 600 లకు పెంచాలని,ఫీల్డ్ అసిస్టెంట్లకు పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగునంగా కనీస వేతనం 21వేల జీతం ఇవ్వాలని ప్రభుత్వానికి ఆమె డిమాండ్ చేశారు.

# ఉపాధి హామీ కూలీలకు ఫోటో విధానం రద్దు చేయాలి

- మాస్టర్ విధానంలోనే చెల్లింపులు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

**లక్ష్మీదేవిపల్లి మన ప్రజావాణి (మే 12):** లక్ష్మీదేవిపల్లి మండలం పరిధిలోని బావోజి తండా గ్రామ పంచాయతీలో పర్యటించిన వ్యవసాయ కార్మిక సంఘం బృంద నాయకుడు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగంగా పనులకు వెళ్తున్న కూలీలకు రోజుకు రెండు సార్లు ఫోటోలు తీసే విధానం బాధాకరంగా, ఇబ్బందికరంగా మారిందని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు తేజావత్ వెంకన్న ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అమలు చేస్తున్న ఈ ఫోటో విధానం కారణంగా ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన మహిళా కూలీలు, వృద్ధులు, సాధారణ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మండుటెండల్లో పనిచేసే సమయంలో ఫోటోలు తీసేందుకు పలుమార్లు పనులు ఆపాల్సి వస్తోందని, కూలీలకు సమయ నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. అలాగే సాంకేతిక సమస్యలు, నెట్‌వర్క్ సమస్యలు, మొబైల్ సమస్యల కారణంగా హాజరు నమోదు కాకపోవడం వల్ల కూలీలకు వేతనాలు ఆలస్యమవుతున్నాయని అన్నారు. ఉపాధి హామీ పథకం లక్ష్యం గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించడం కావాలని, కానీ ప్రస్తుతం అమలు చేస్తున్న విధానం కూలీలను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు.కావున ప్రభుత్వం వెంటనే ఫోటోలు తీసే విధానాన్ని రద్దు చేసి, పాత మాస్టర్ విధానంలోనే హాజరు నమోదు చేసి కూలీలకు సకాలంలో పేమెంట్లు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని తేజావత్ వెంకన్న ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనియెడల కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల కార్యదర్శి వాంకుడోత్ కొబల్, వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ సభ్యులు మాలోత్ రాము, జరుపల దస్రు, వాంకుడోత్ జ్యోతి, నునవత్ బుజ్జి, కవిత, విజయ తదితరులు పాల్గొన్నారు.

# ఓదెల మల్లన్న ఆలయ అభివృద్ధికి కోటి రూపాయలతో రహదారి శంకుస్థాపన

- గుండ్లపల్లి గ్రామంలో రూ.20 లక్షలతో సీసీ రోడ్ల ప్రారంభం
- ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 13:**ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయంలో ఆలయం చుట్టూ ప్రధాన రహదారి నిర్మాణానికి డీఎంఎఫ్టీ నిధుల నుండి కోటి రూపాయలతో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడింది. అలాగే గుండ్లపల్లి గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన పలు సీసీ రోడ్లను ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కమిటీ సభ్యులు, ఆలయ అధికారులు మరియు పలు గ్రామాల సర్పంచ్‌లు ఎమ్మెల్యే ని పుష్పగుచ్చాలతో స్వాగతించి శాలువాతో సత్కరించారు. అనంతరం ఓదెల మండలం కనగర్తి మరియు గుండ్లపల్లి గ్రామాల్లో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు జిల్లా మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ఓదెల మల్లన్న క్షేత్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. భక్తుల సౌకర్యార్థం రూ.15 లక్షలతో నూతన టాయిలెట్ల నిర్మాణానికి నిధులు కేటాయించామని తెలిపారు. ఈ పనులను 30 నుంచి 45 రోజుల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఇప్పటికే దేవాలయం వద్ద డబుల్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తయ్యాయని, నూతన సాంకేతికతతో నిర్మిస్తున్న రహదారి కనీసం 40 ఏళ్లపాటు మన్నికగా ఉంటుందని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒగ్గు పూజారులకు తగిన గుర్తింపు ఇచ్చామని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదల సొంతింటి కల నెరవేరుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, డైరెక్టర్లు, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడ పడుచుకు పూస్తే మెట్టెలు బహుకరించిన గ్రామ సర్పంచ్ రాజ సులోచన

- గ్రామంలో పేద కుటుంబాలకు ఎవరికైనా తాళిబొట్టు ఇప్పిస్తా ని గ్రామ సర్పంచ్ రాజా సులోచన





**షాబాద్ మే 13(ప్రజావాణి):**షాబాద్ మండల పరిధిలోని పెద్దవేడు గ్రామంలో మహిళా సర్పంచ్ రాజ సులోచన తన మాటను నిలబెట్టుకుని గ్రామ ప్రజల ప్రశంసలు అందుకున్నారు. గ్రామంలో నిర్వహించిన ఓ శుభకార్య సందర్భంలో ఇచ్చిన హామీ మేరకు పూస్తే మెట్టెలను బహుకరించి అందరి మనసులు గెలుచుకున్నారు.గ్రామ ప్రజల సంక్షేమం, సంప్రదాయాల పరిరక్షణకు కట్టుబడి ఉంటానని ఎప్పటికప్పుడు చెబుతూ వస్తున్న సర్పంచ్ రాజ సులోచన, చెప్పిన మాటను కార్యరూపంలో చూపించి ఆదర్శ ప్రజాప్రతినిధిగా నిలిచారు. ఆమె చేసిన ఈ కార్యక్రమం గ్రామ మహిళల్లో ఆనందాన్ని నింపింది.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, సర్పంచ్ రాజ సులోచన ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెడుతున్నారని పేర్కొన్నారు.మహిళా సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలు పొందుతున్న రాజ సులోచన, తాజాగా పూస్తే మెట్టెల బహుకరణతో మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు.

# మిర్యాలగూడలో హరి 'ఆక్వావా ఎలీట్' షోరూం ఘనంగా ప్రారంభం ముఖ్య అతిధిగా పాల్గొన్న గౌరవ ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం మే 13** మిర్యాలగూడ: స్వచ్ఛమైన తాగునీటి రంగంలో సరికొత్త ప్రమాణాలతో, అత్యాధునిక టెక్నాలజీని సామాన్యులకు అందుబాటులోకి తీసుకువస్తూ శిమిర్యాలగూడ పట్టణంలోని లో నూతనంగా ఏర్పాటు చేసిన హరి 'ఆక్వావా ఎలీట్' (Aquava Elite) షోరూం బుధవారం ఘనంగా ప్రారంభమైంది.ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ రిబ్బన్ కట్ చేసి షోరూంను ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో ఆరోగ్యంగా ఉండాలంటే శుద్ధి చేసిన నీరు అత్యవసర మని, నాణ్యమైన వాటర్ ప్యూరిఫైయర్లను స్థానికంగా అందుబాటు లోకి తీసుకురావడం అభినందనీయమని కొనియాడారు.షోరూం ప్రత్యేకతలు:అధునాతన మోడల్స్: ఇంట్లోకి మరియు వ్యాపార సంస్థలకు అవసరమయ్యే వివిధ రకాల హై-టెక్ వాటర్ ప్యూరిఫైయర్లు ఇక్కడ లభిస్తాయి.ఆల్కలైన్ టెక్నాలజీ: ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఆల్కలైన్ మరియు రాగి (Copper) ఫిల్టర్లు కలిగిన ప్యూరిఫైర్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.సర్వీస్ గ్యారెంటీ: విక్రయించడమే కాకుండా,త్వరితగతిన డోర్ స్టెప్ సర్వీస్ మరియు స్పేర్ పార్ట్స్ అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. సరసమైన ధరలు:సామాన్య మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే ధరలకే అంతర్జాతీయ స్థాయి నాణ్యత కలిగిన ప్యూరిఫైర్లను అందిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిపన విజయసింహారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్టిబాబు నాయక్ ఆక్వావా షోరూం ప్రోపరేటర్ హరి పాల్గొన్నారు

# వైభవంగా శ్రీ రామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన: అలరించిన గురు-శిష్యుల ఆప్యాయత





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం మే 13 నల్గొండ:** త్రిపురారం మండలం బొర్రాయి పాలెం గ్రామంలో భక్తిభావం వెల్లివిరిసిన వేళ, వేద మంత్రోచ్చారణల మధ్య శ్రీ రామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ఆధ్యాత్మిక అనుభూతిని పొందారు.ముఖ్య అతిథుల సందడిఈ ప్రతిష్టాపన కార్యక్రమానికి మాజీ సీఎల్పీ నేత,కుందూరు జానారెడ్డి స్థానిక ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి మరియు ఎమ్మెల్సీలు కేతావత్ శంకర్ నాయక్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఆలయ కమిటీ వారు వీరికి ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అభివృద్ధి గురించి చర్చించారు. ప్రజా క్షేమం కోరి ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అతిథులు కొనియాడారు.ప్రత్యేక ఆకర్షణగా 'గురు-శిష్యుల' అనుబంధం ఈ వేడుకలో ఒక అరుదైన మరియు హృదయపూర్వక ఘట్టం అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాల్గొన్న గురు-శిష్యుల మధ్య వ్యక్తమైన ఆప్యాయత, గౌరవం అక్కడికి వచ్చిన భక్తులను విశేషంగా ఆకర్షించింది. నేటి సమాజంలో గురువు పట్ల ఉండవలసిన విధేయతను, శిష్యుని పట్ల గురువుకు ఉండే వాత్సల్యాన్ని వారి ప్రవర్తన ప్రతిబింబించింది. ఈ దృశ్యం కార్యక్రమానికి ఒక ప్రత్యేకమైన శోభను చేకూర్చింది.వైభవంగా పూజా కార్యక్రమాలు బొర్రాయి పాలెం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. తెల్లవారుజాము నుండే హోమాలు, యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రాణ ప్రతిష్ట వంటి క్రతువులను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రతిష్టాపన అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు

# బక్రీద్ పండుగ నేపథ్యంలో అక్రమ రవాణాపై నిఘా

- చెక్ పోస్టులను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపిఎస్





**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,మే13:**రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకొని అక్రమ రవాణాను అరికట్టడానికి మరియు శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా క్షేత్రస్థాయిలో పర్యటించారు.తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంతారం గ్రామం వద్ద,అలాగే దారుర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్ పోస్టులను ఆమె స్వయంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఆమె పలు కీలక సూచనలు చేశారు.తనిఖీల్లో భాగంగా ఎస్పీ మాట్లాడుతూ.పండుగ నేపథ్యంలో పశువులను అక్రమంగా తరలించే వాహనాల తనిఖీ విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు.ముఖ్యంగా ఇతర రాష్ట్రాల సరిహద్దుల నుండి జరిగే పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచాలని,నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లా సరిహద్దుల గుండా వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని,ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు.అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ' 'అక్రమ రవాణా లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 ద్వారా తెలియజేయాలి.ఎవరూ కూడా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకూడదు.ఎవరైనా చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది"అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తాండూర్ ఇన్స్పెక్టర్ పరమేశ్వర్,ధరూర్ ఇన్స్పెక్టర్ రఘు రాములు, ఎస్.ఐ రాఘవేందర్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంబలి ఆకలిని తీరుస్తుంది.

- టిపిసిసి ప్రధాన కార్యదర్శి శీను బాబు.




**కమాన్ పూర్ మన సమగ్ర ప్రజావాణి మే 13** అంబలి ఆకలిని తీరుస్తుంది అని రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు అన్నారు.కమాన్ పూర్ మండల కేంద్రంలో చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య అంబలి కేంద్రంలో పలువురికి ఆయన అంబలి అందజేశారు.ఈ సందర్భంగా శీను బాబు మాట్లాడుతూ తీవ్ర ఎండల వల్ల అలసిపోయిన ప్రజలకు అంబలి ఒక టానిక్ లా పనిచేస్తుందని దీంతో ప్రతినిత్యం అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.అలాగే చత్రపతి శివాజీ వారు వివిధ ప్రజాహిత కార్యక్రమాలను చేపట్టడం హర్షనీయమని అన్నారు. ప్రజాసేవలో ముందుండే చత్రపతి శివాజీ వారికి హృదయపూర్వక ధన్యవాదాలు అని అన్నారు. బుధవారం మాదాసు రాధమ్మ రాజయ్యల జ్ఞాపకార్థం మాదాసు మహేష్ అంబలి మీ అందజేశారు.ఈ కార్యక్రమంలో తొట్ల తిరుపతి యాదవ్,సయ్యద్ అన్వర్,కిషన్ రెడ్డి,జంగేపల్లి పెద్ద శ్రీనివాస్,చత్రపతి శివాజీ యూత్ అధ్యక్షుడు మల్యాల శేఖర్,ఉపసర్పంచ్లు కొత్తపల్లి సతీష్,శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

- జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ కార్యాలయాన్ని ప్రారంభించిన స్థానిక శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి





**జమ్మికుంట మే 13 (ప్రజావాణి):**జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 23వ వార్డు పాత వ్యవసాయ మార్కెట్ సమీపాన పద్మశాలి భవనం పక్కన పట్టణ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండేందుకు గాను జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ కార్యాలయాన్ని ప్రారంభించిన హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్స్ కోలుగురి సురేష్, పొనగంటి రాము కొలుగురి డాక్టర్ సురంజన్ చుంచు రమాదేవి, మైస రవి, ఒగ్గు రమేష్,బండ శ్రీనివాస్ పి ఏ సి ఎస్ చైర్మన్ పోనగంటి సంపత్ శ్రీనివాస్ ఇల్లంతకుంట మాజీ ఎంపీపీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు వేదమూర్తులు జమ్మికుంట ఆస్థాన వేదపండితులు బ్రహ్మశ్రీ మండలేముల కపర్ధి శర్మ వేద ఆశీర్వచనం చేశారు

# రైతులు ఖర్చులు తగ్గించి లాభాలు ఆర్జించండి

● అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అర్చన.



కమాన్ పూర్ మన సమగ్ర ప్రజావాణి మే 13.రైతులు అనవసరపు ఎరువుల మరియు ఇతరత్రా మందుల ఖర్చులు తగ్గించి లాభాలు ఆర్జించాలని జగిత్యాల వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అర్చన అన్నారు. బుధవారం కమాన్పూర్ మండలంలోని గుండారం గ్రామపంచాయతీ పరిధిలో గల రాజాపూర్ ఐకెపి సెంటర్ వద్ద రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని జగిత్యాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అర్చన మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి రసాయనిక ఎరువులు తక్కువగా వాడాలని సూచించారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను మాత్రమే పండిస్తే రైతులు అధిక లాభాలు అర్థించవచ్చని పేర్కొన్నారు. ప్రతి రైతు కొన్న ఎరువుల విత్తనాల బిల్లులు భద్రంగా ఉంచుకోవాలని స్పష్టం చేశారు.అలాగే సాగునీరు వృధా కాకుండా చూడాలని ఒకే పంట కాకుండా వేర్వేరు పంటలు వేసి స్థిరమైన ఆధారం పొందాలని అన్నారు. వరి కొయ్యలు కాల్చడం వల్ల నష్టాలు వాటిల్లుతాయని అన్నారు. రాబోవు ఖరీఫ్ సీజన్లో ఏ పంట వేయాలి ఎరువులు ఎలా వాడాలో శాస్త్రవేత్తల,వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాధికారి వీరి రామకృష్ణ,రైతులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ తో మృతి చెందిన మొలుగూరిలక్ష్మి

● ఘన నివాళి అర్పించిన బీఎస్పీ నాయకులు ప్రభాకర్ ప్రభు




BSP
VOICE OF BAHUJAN







జమ్మికుంట మే 13 (ప్రజావాణి):జమ్మికుంట మున్సిపాలిటీలోని మోత్కుల గూడానికి చెందిన బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) సీనియర్ నాయకులు మొలుగురి శ్రీనివాస్ తల్లి మొలుగూరి లక్ష్మీ గత ఆరు నెలలుగా క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతూ మంగళ వారం రాత్రి మరణించడంతో బుధవారం బీఎస్పీసీనియర్ నాయకులు మారపల్లి మొగిలయ్య, బీఎస్పీ హుజూరాబాద్ నియోజక వర్గ ఇంచార్జ్ డాక్టర్ అంబాల ప్రభాకర్ ప్రభు తన తల్లి లక్ష్మీ చితిపై పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



చెన్నారావుపేట మే 13 ప్రజావాణి :మండల కేంద్రంలోని ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల మార్కెటింగ్ కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ హాజరై, రిబ్బన్ కట్ చేసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం కల్పించిన ఈ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. నాణ్యత ప్రమాణాలు పాటించి కేంద్రానికి ధాన్యం తీసుకురావాలని సూచించారు.ఐకేపీ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం తిలక్ కుమార్, సీసీలు మంజుల, కట్టయ్య, మాణిక్యం, మండల పార్టీ అధ్యక్షుడు సిద్దన రమేష్, గ్రామ సర్పంచ్ శ్వేతా కృష్ణ చైతన్య, ఉప సర్పంచ్ దొంతి శ్రీనివాస్,?మండల పార్టీ నాయకులు కంది కృష్ణారెడ్డి, జన్నితుల మహేందర్ రెడ్డి, కేతిరి వీరారెడ్డి, గోపాల్ నాయక్, వెంకట్ రెడ్డి, మందయాకాయ,పంచాయతీ కార్యదర్శి నర్సయ్య, మండల సమైక్య అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, కార్యదర్శి భాగ్యలక్ష్మి, కోశాధికారి గంగిడి కవిత, వీవో అధ్యక్షురాలు అర్చన వీవోఏలు సుధ, కోమల,మంజుల, మండల సమైక్య సిబ్బంది రజిత, ఉమ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ మాజీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి విగ్రహావిష్కరణ

● స్వగ్రామం ముదిగొండలో ప్రథమ వర్ధంతి వేడుకలు



చెన్నారావుపేట మే 13 ప్రజావాణి: చెన్నారావు పేట సొసైటీ మాజీ చైర్మన్ దివంగత ముద్దసాని సత్యనారాయణ రెడ్డి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. తన తండ్రి జ్ఞాపకార్థం కుమారుడు ముద్దసాని రాహుల్ రెడ్డి - సుచిత దంపతులు వారి స్వగ్రామమైన ముదిగొండలో విగ్రహాన్ని ప్రతిష్టించారు.ఈ కార్యక్రమానికి హాజరైన చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ చింతకింది వంశీ, పాలకవర్గ సభ్యులు మరియు సిబ్బందితో కలిసి విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ.. సత్యనారాయణ రెడ్డి సొసైటీ చైర్మన్‌గా ఉన్న కాలంలో సంస్థ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు మజ్జిగ రాంబాబు, జున్నుతుల రమాదేవి మహేందర్ రెడ్డి, సీఈఓ చిట్టె రవి, సిబ్బంది మాసాడి రమేష్, కొలగాని రాఘవులు, మహమ్మద్ సలీం, గొట్టె ప్రవీణ్, జాటోత్ రాజ్ కుమార్, ఆవుల నరేష్, జంగిలి ప్రదీప్, పిల్లల వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి నామకరణ మహోత్సవానికి హాజరైన నాయకులు

● ఆశీర్వదించిన మాజీ ఎంపీటీసీ సాంబారీ కొమురయ్య, ఉప సర్పంచ్ పైడిపల్లి వెంకటేష్



మన ప్రజావాణి ప్రతినిధి (చిగురుమామిడి):కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సీతారాంపూర్ ఆరెపల్లి రోడ్డులో గల కేఆర్ గార్డెన్స్‌లో ముసాపురి సంపత్ -- రజిత దంపతుల కుమార్తె నామకరణ మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ శుభకార్యానికి ముల్కనూరు మాజీ ఎంపీటీసీ సభ్యులు సాంబారీ కొమురయ్య, ముల్కనూరు ఉప సర్పంచ్ పైడిపల్లి వెంకటేష్, వార్డు సభ్యులు పిట్టల తిరుపతి హాజరై చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం ముసాపురి సంపత్ దంపతులకు శు భాకాంక్షలు తెలియజేశారు.వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, రాజకీయ శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేడుక ఆధ్యాత్మిక వాతావరణంలో ఆనందోత్సాహాల మధ్య కొనసాగింది.

# మొక్కజొన్న నిల్వకు అధిక సామర్థ్యం గల గోదాలను సిద్ధం చేయండి...!

● జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్







ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :జిల్లాలో ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన మొక్కజొన్న నిల్వ కోసం ప్రస్తుతం అందుబాటులో ఉన్న గోదాములకు అదనంగా సామర్థ్యం గల గోదాంలను సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ ఖమ్మం త్రీ టౌన్ లోని వ్యవసాయ మార్కెట్ నందు మొక్కజొన్న నిల్వల ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన మొక్కజొన్న గోదాములకు తరలింపు రవాణా ను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి పరిశీలించారు. మిర్చి, పత్తి మార్కెట్ లలో మొక్కజొన్న నిల్వ సామర్థ్యం, అందుబాటులో ఉన్న సదుపాయాలకు అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల నుంచి గోదాంకు ముమ్మరంగా తరలింపు చేపట్టాలని తెలిపారు. నిల్వ ప్రక్రియలో ఎలాంటి అంతరాయం కలగకుండా తగినంత హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మొక్కజొన్న కొనుగోలు, రవాణా, నిల్వ ప్రక్రియలను సమన్వయంతో నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. గోదాముల వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పించి నిల్వ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. హమాలీల సంఖ్యను పెంచి లారీల అన్‌లోడింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. లారీలు వచ్చిన వెంటనే మొక్కజొన్న దించుకునేలా సమన్వయంతో పని చేయాలని సూచించారు.జిల్లాలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ స్టోరేజ్ గోదాములను గుర్తించి పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు.నిల్వ సామర్థ్యాన్ని పెంచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని,మొక్కజొన్న నిల్వ, రవాణా ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.
ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, వైస్ చైర్మన్ తల్లాడ రమేష్, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీం, సంబంధిత శాఖల అధికారులు, మార్కెట్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పట్టు వస్త్రాలు సమర్పించిన రేగూరి హనుమంతరావు దంపతులు

● ఆచార్లగూడెంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి 16 రోజుల పండగ మహోత్సవం
● ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి మే 13 బుధవారం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల పరిధిలోని ఆచార్ల గూడెం గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి నూతన దేవాలయ 16వ రోజు పండుగ ప్రత్యేక పూజలు నిర్వహించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ మరియు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఆలయ వేద పండితులు పంతంగి యశస్కర్ శర్మ పూర్ణకుంభ స్వాగతంతో స్వాగతం పలికి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది తదుపరి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రేగూరి వాసవి హనుమంతరావు దంపతులు మంత్రి కి పట్టు వస్త్రములు స్వామివారి కానుకగా అందజేయడం జరిగినది తదుపరి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు స్వామివారి అనుగ్రహంతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. గ్రామ ప్రజలందరూ స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాదమును స్వీకరించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కొలకపొంగు ఉప్పలమ్మ సీతారాములు మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, మండల పార్టీ అధ్యక్షులు కొడాలి గోవిందరావు, నెల్లూరు భద్రయ్య, బచ్చలకూరి నాగరాజు, జక్రిపోతుల అంజని బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, మాజీ ఎంపీపీ చిర్రా లక్ష్మి, మాజీ సర్పంచులు రేగూరి శ్రావణ్ కుమార్, పులిమి నిర్మల, మాగం సైదులు, లిక్కి మల్లేశం, మారుతి రామయ్య, పులి వీరారెడ్డి, చిట్టా సైదిరెడ్డి, మారుతి నాగేశ్వరావు, నాగరాజు, ఉపేందర్, మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం అసమర్థత పాలన

■ నీట్ పరీక్షల రద్దుపై బిఆర్ఎస్వి భారీ ధర్నా
■ కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం.
■ బి ఆర్ ఎస్ వి నాయకులు కంచర్ల రవి గౌడ్.



సిరిసిల్ల /ప్రజావాణి :కేంద్ర ప్రభుత్వం అసమర్థత పాలనతో విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతోందని టీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ మండిపడ్డారు. ఈ నేపథ్యంలో సిరిసిల్ల లో బుధవారం చేనేత షాప్ వద్ద బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో నీట్ పరీక్షల రద్దుపై భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ..... కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు."వేలాది మంది విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడి చదివి, తమ భవిష్యత్తుపై ఆశలు పెట్టుకుంటే పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమై నీట్ పరీక్షలను రద్దు చేసే పరిస్థితి తీసుకురావడం అత్యంత దుర్మార్గం, సిగ్గుచేటు" అని మండిపడ్డారు.ఎన్డీఏ కూటమి నాయకులు విద్యార్థులకు వెంటనే సమాధానం చెప్పాలని, యువత భవిష్యత్తుతో చెలగాటమాడే హక్కు ఎవరికీ లేదని హెచ్చరించారు. ప్రశ్నాపత్రాల లీకులు, అవినీతి, నిర్వహణలో వైఫల్యాలు కేంద్ర ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనమని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు."విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం వెంటనే బాధ్యత వహించాలి. దేశ విద్యా వ్యవస్థను గందరగోళానికి గురిచేసిన కేంద్ర విద్యాశాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలి" అని కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు.నీట్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయకపోతే టీఆర్ఎస్వి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మట్టి శ్రీనివాస్ అరెల్లి వినయ్ కుమార్ సదుల శేఖర్ ఎండి అజ్జు బల్యాల ప్రవీణ్. బైకని వేణుగోపాల్ యాదవ్. లింగంపల్లి అబ్బి. పవన్. లక్ష్మణ్ మడుపు ప్రేమ్ కుమార్ . తదితరులు పాల్గొన్నారు

# నియోజకవర్గంలో క్రీడలను ప్రోత్సహిస్తాం

● టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు.






కమాన్ పూర్ మన సమగ్ర ప్రజావాణి మే 13మంథని నియోజకవర్గంలో క్రీడలను ప్రోత్సహిస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు అన్నారు.కమాన్ పూర్ మండల కేంద్రంలో గత 20 రోజులుగా కొనసాగిన శ్రీపాదరావు కేపీఎల్ కమాన్ పూర్ లీగ్ క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...మంథని నియోజకవర్గంలో ఎందరో నైపుణ్యం గల క్రీడాకారులు ఉన్నారని వారిని వెలికి తీసేందుకే మంథని నియోజక వర్గంలో వివిధ క్రీడలను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. ఇండోర్ స్టేడియంలో షటిల్ వంటి వాటికి ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. కమాన్ పూర్ లో మా తండ్రిగారైన దుద్దిల్ల శ్రీపాదరావు స్మారక పోటీలను ఇంత పెద్ద ఎత్తున టోర్నమెంట్ పెట్టి విజయవంతం చేసిన వారికి ముఖ్యపాత్ర వహించిన ఇనగంటి రామారావుకు మరియు ఆయన సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని అన్నారు. క్రీడా పోటీలు నిర్వహిస్తే తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.విన్నర్స్ రన్నర్ల జట్లకు శు భాకాంక్షలు అని తెలియజేశారు.ఈ సందర్భంగా మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... మంచం నియోజక వర్గం లో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో యువతను ప్రోత్సహించి వారికి శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించడం జరుగుతుం దని అన్నారు. త్వరలోనే వాటి వివరాలు తెలియజే యడం జరుగుతుందని స్పష్టం చేశారు .మంథని నియోజకవర్గంలో శ్రీపాదరావుకు తండ్రికి తగ్గ తనయులు శ్రీధర్ బాబు,శీను బాబు అని లక్ష్మారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్,ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు,సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యధ అన్వర్, గాండ్ల మోహన్,పిల్లి శేఖర్, అంబిలి శ్రీనివాస్ పటేల్,పిల్లి రాజు,గడప కృష్ణమూర్తి,పంజా సాయిరాం గౌడ్, ఇక్బాల్,లల్లు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయొద్దు

- చదువుల తల్లి స్థలం కోసం ఎంపీ అరవింద్ ధర్మదీక్ష
- జగిత్యాల బీజేపీ నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ భోగ శ్రావణి



**రాయికల్:మే13(ప్రజావాణి) :**రాయికల్ పట్టణంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జగిత్యాల బీజేపీ నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ భోగ శ్రావణి మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తు కోసం నిజామాబాద్ ఎంపీ చేపట్టనున్న ధర్మదీక్షకు ప్రజలు,విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వాలని కోరారు.చదువుల తల్లి స్థలం కోసం,నవోదయ పాఠశాల మరియు కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థలం కేటాయించాలని ఆమె డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం ముందుకు వచ్చి పాఠశాలలను మంజూరు చేసినప్పటికీ,రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా స్థలం కేటాయించకుండా జాప్యం చేస్తోందని విమర్శించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ కుట్రలతో విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.జగిత్యాల నియోజకవర్గంలో కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేపియాల్సిందిగా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి ని అడిగిన వెంటనే వారు పిల్లల భవిష్యత్తు కోసం కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేపియడం జరిగిందన్నారు. కానీ స్థలం కేటాయింపులో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు.పక్కనే ఉన్న కోరుట్ల నియోజకవర్గంలో ఇప్పటికే నవోదయ పాఠశాల ప్రారంభమై అడ్మిషన్లు కూడా కొనసాగుతున్నాయని గుర్తు చేశారు.జగిత్యాలలో కూడా సమయానికి స్థలం కేటాయించి ఉంటే ఇప్పటికి పాఠశాల ప్రారంభమై విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేదని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక నాయకుల నిర్లక్ష్యం వల్ల రెండు సంవత్సరాలుగా విద్యార్థులు నష్టపోతున్నారని, వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. విద్యాభివృద్ధిలో కూడా రాజకీయాలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు.ఈ నెల 15వ తేదీ లోపు రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించాలని గడువు ఇచ్చామని,ఆలోపు చర్యలు తీసుకోకపోతే జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు.ఈ ధర్మదీక్షకు బీజేపీ రాష్ట్ర నాయకులు,ఎమ్మెల్యేలు, ఎంపీలు,మాజీ ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయనున్నారని తెలిపారు. జగిత్యాల నియోజకవర్గ ప్రజలు,రాయికల్ పట్టణం మరియు మండల ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ భోగ శ్రావణి కోరారు.ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షులు కుర్మా మల్లారెడ్డి,రాయికల్ మండల అధ్యక్షులు ఆకుల మహేష్, రాయికల్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెడ ధర్మపురి, 11వ వార్డు కౌన్సిలర్ పుర్రె శ్రీధర్, ఫ్యాక్స్ చైర్మన్ ముత్యం రెడ్డి,కునారపు భూమేష్, రవీందర్ రెడ్డి, వేముల రాము,తోపారపు సురేష్,పటేల్ రాము,సామల్ల సతీష్,సింగని సతీష్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు





**రాయికల్;మే 13 (ప్రజావాణి):**ఆయిల్ ఫామ్ సాగుతో రైతు సంపాదన స్థాయిని పెంచుతుందని ఉద్యానవన శాఖ అధికారి కే స్వాతి అన్నారు. బుధవారం రాయికల్ మండలంలోని కిష్టంపేట, ఆలూరు,వస్తాపూర్, బోర్నపెల్లి గ్రామాల్లో 2022-23 సంవత్సరంలో నాటిన ఆయిల్ ఫామ్ తోటలలో ఉద్యానవన శాఖ,లోహియా ఆయిల్ ఫామ్ కంపెనీ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ గెలల కోత చేపట్టారు.కిష్టంపేట గ్రామంలోని రైతులు చింతల రాజేశ్వరరెడ్డి తోటలో 6 క్వింటాళ్లు,తంగెళ్ళ గంగారాం తోటలో 8క్వింటాళ్ళు,ఆలూరు గ్రామంలోని రైతు ఎలిపెద్ది రాజు తోటలో 3 క్వింటాళు ళ్ళ,వస్తాపూర్ గ్రామంలోని రైతు నారాయణరెడ్డి తోటలో ఒక టన్ను,ఆయిల్ ఫామ్ గెలలు కోత కోశారు.ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఉద్యానవన శాఖ అధికారి స్వాతి మాట్లాడుతూ.... రైతులు వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయాలని,కోతుల బెడద ఉండదు,అకాల వర్షాలకు నష్టం వాటిల్లని పంట.ప్రస్తుతం టన్ను గెలల ధర రూ. 23,500/- గా ఉందని,మొక్కలు మరియు డ్రిప్ సదుపాయంపై సబ్సిడీ కలదని అన్నారు.ఎకరానికి సంవత్సరానికి రూ. 4200/- చొప్పున 4 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు చెల్లించబడునని,19993 ఆయిల్ ఫామ్ చట్టం ప్రకారం గెలల కొనుగోలు చేపట్టబడునని,రైతులు పక్వ దశకు వచ్చిన నారింజ రంగు గెలలనే కోయవలెనని ఉద్యాన అధికారి సూచించారు.ఈ కార్యక్రమంలో ఉద్యానవన విస్తరణాధికారి రాజేష్, లోహియా కంపెనీ క్లస్టర్ అధికారి రమేష్,క్షేత్ర సిబ్బంది రాజేష్, కుమార్ డ్రిప్ కంపెనీ సిబ్బంది సురేష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టసుఖాల్లో పార్టీకి అండగా నిలుస్తారో వారిని తప్పనిసరి పార్టీ గుర్తిస్తుంది..

- ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..







**మన ప్రజావాణి మధిర ఆర్ సి మే 13:**ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామంలో నూతనంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపూడి బుచ్చిరామయ్య పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు...డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల నూతన అధ్యక్షుడిగా నియమితులైన బుచ్చిరామయ్య చేత ప్రమాణ స్వీకారం చేయించారు..ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు కామెంట్స్..

ప్రతిపక్షాలు అపోహలు సృష్టించి రైతులతో ఆందోళన చేయిస్తున్నారు..రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది..ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుంది.ప్రజా ప్రతినిధులు ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు అవగాహన కల్పించాలి..

ప్రతిపక్షాలు చేసే ఆరోపణను తిప్పుకొట్టాలి..

ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుంది..

కష్టసుఖాల్లో పార్టీకి అండగా నిలుస్తారో వారిని తప్పనిసరి పార్టీ గుర్తిస్తుంది..

ప్రతి ఒక్కరు పార్టీ కోసం పని చేయాలి,ప్రభుత్వ పథకాలను ప్రజలోకి తీసుకెళ్లాలి..

ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెజెండ్ల సాయి,బుల్లెట్ బాబు,సర్పంచ్ కందుల బాలచందర్,పసుపులేటి దేవేందర్, పల్లిపాటి క్రిష్ణ,సామినేని వెంకటేశ్వరరావు,మల్లెల అజయ్, ముదుమంతల గంగారాజు,అజ్గర్,అయినాల నరసింహారావు, రాఘవ,ధర్మా నాయక్,గూడు సాహెబ్,వట్టికూటి ఉపేందర్, దోంతగాని నాగరాజు,ఉసికల రమేష్,,చెరుకుపల్లి రాంబాబు గంటా క్రిష్ణ గంట వెంకట్రావుతదితరులు పాల్గొన్నారు..

# కొత్త మార్కెట్ యార్డులో రైతుల సమస్యలపై గర్జించిన ఎమ్మెల్యే

- మార్కెట్ యార్డులో వేలాది మక్కల బస్తాలు పేరుకుపోవడం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం అధికారుల నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు
- మక్కా రైతుల సమస్యలపై జమ్మికుంట కొత్త మార్కెట్‌లోనే గర్జించిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి







భరోసాగామార్కెట్‌లో రైతుల కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడు హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట మే 13( ప్రజావాణి):**జమ్మికుంట పత్తి మార్కెట్‌లోని మార్క్‌ఫెడ్ మక్కల కొనుగోలు కేంద్రాన్ని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆకస్మికంగా పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడారు. మార్కెట్ యార్డులో వేలాది మక్కల బస్తాలు పేరుకుపోవడం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం అధికారుల నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారుమక్కా రైతులు తమ పంటను అమ్ముకోలేక రోజుల తరబడి మార్కెట్‌లోనే పడిగాపులు కాస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు మార్కెట్‌లో సుమారు 40 వేల మక్కల బస్తాలు పేరుకుపోయి ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారుఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూరెండు రోజుల్లో ఈ మక్కల బస్తాలను తరలించకపోతే మార్కెట్ యార్డులోనే రైతులతో కలిసి పడుకుంటారైతులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోనుఅంటూ తీవ్ర హెచ్చరిక చేశారురైతుల నుంచి మక్కలను తరలించేందుకు కొందరు డబ్బులు డిమాండ్ చేస్తున్నారన్న ఆరోపణలు రావడం దురదృష్టకరమని పేర్కొన్న ఎమ్మెల్యే, ఇలాంటి అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారుహమాలీల కొరతతో లోడింగ్ అన్‌లోడింగ్ పనులు పూర్తిగా దెబ్బతిన్నాయని మార్కెట్ సిబ్బంది ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు రైతులు ఇబ్బందులు పడకుండా అదనపు హమాలీలను ఏర్పాటు చేసి కొనుగోళ్లు వేగవంతం చేయాలని అన్నారుఅనంతరం మార్కెట్ పాలక వర్గం ఆర్డీఓ మార్క్‌ఫెడ్ డిఎం అధికారులు సిబ్బంది రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సమస్యలపై సమీక్షించారు. కొనుగోళ్ల ప్రక్రియ పారదర్శకంగా జరగాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారుమక్కల తరలింపులో జాప్యం జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన ఎమ్మెల్యే, రైతు కష్టానికి సరైన దక్కేలా పోరాడుతానని హామీ ఇచ్చారురైతు కష్టానికి అండగారైతు హక్కుకు

# గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎడ్యుకేషన్ వీక్ కార్యక్రమాలు






**ప్రజావాణి//గోదావరిఖని** గోదావరిం ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ఎడ్యుకేషన్ వీక్ కార్యక్రమాలు మూడవ రోజు ఉత్సాహంగా కొనసాగాయి. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులతో సమావేశమై ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందుబాటులో ఉన్న కోర్సులు, హాస్టల్ వసతి, స్కాలర్‌షిప్‌లు, ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక యూనిట్లు, క్రీడా సదుపాయాలు, ఉచిత బోధన, వర్క్‌షాపులు, సెమినార్లు, ప్రాజెక్ట్ వర్క్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులు దోస్త్ ద్వారా తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.తదనంతరం నిర్వహించిన కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 6వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి ఆవుల శ్యామణి రమేష్ పాల్గొని కళాశాల అడ్మిషన్ల ప్రచార పోస్టర్ మరియు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవడం గర్వకారణమని, విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో అధ్యాపకుల కృషి ప్రశంసనీయమని అన్నారు. గోదావరిఖని, రామగుండం పరిసర ప్రాంతాల విద్యార్థులు డిగ్రీ చదువుల కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఏ. సాంబశివరావు, దోస్త్ కోఆర్డినేటర్ తిరుపతి, అధ్యాపకులు డా. ఏం. నరేష్, డా. పి. శంకరయ్య, డా. రామకృష్ణ, డా. వి. నరేష్, సమత, సుమలత, ఉషారాణి తదితరులు, అలాగే బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 13 (ప్రజావాణి):**లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు ( 13.05. 2026) ఉదయం సాక్షి గణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది.కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించ బడుతున్నాయి.ఈ ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాల తోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామి వారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించ బడ్డాయి.వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది .అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయు రారోగ్యాలు,సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది.కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

# నేడు పాలేరు ధాన్యం కొనుగోలు కేంద్రానికి మంత్రులు పొంగులేటి, ఉత్తమ్ రాక

- కొనుగోలు ప్రక్రియపై క్షేత్రస్థాయి పరిశీలన చేయనున్న మంత్రులు
- వివరాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గ పరిధిలోని పాలేరు గ్రామంలో ఇటీవల ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం సందర్శించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఒక ప్రకటనలో వివరాలను వెల్లడించారు. గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు మంత్రులు నేరుగా కొనుగోలు కేంద్రానికి చేరుకుంటారన్నారు. రైతుల నుంచి ధాన్యం సేకరణ ఏ విధంగా జరుగుతోంది మద్దతు ధర అమలులో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అన్న అంశాలను మంత్రులు స్వయంగా అడిగి తెలుసుకుంటారని చెప్పారు. ముఖ్యంగా తూకంలో పారదర్శకత, గోనె సంచుల లభ్యత, సేకరించిన ధాన్యం మిల్లులకు తరలింపు వంటి ప్రక్రియలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, , రైతు సోదరులు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనాలని దయాకర్ రెడ్డి కోరారు.

# నూతన గ్రామ పంచాయతీ భవనమును ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్...





**రేగొండ12 మే (ప్రజావాణి) :-**ఈరోజు మంగళవారం రేగొండ మండలంలోని పెద్దంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభోత్సవం చేసినారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని అన్నారు. ప్రజలకు అన్ని ప్రభుత్వ సేవలు గ్రామస్థాయిలోనే అందుబాటులో ఉండేలా గ్రామపంచాయతీ కార్యాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.గ్రామ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ఈ నూతన భవనం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వ హయాంలో గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేస్తూ మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు,అధికారులు,గ్రామ ప్రజలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యం సత్వరమే కొనుగోలు చేయాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**కొనుగోలు కేంద్రానికి వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.పాలేరు గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి లతో కలిసి కోనుగోలు ప్రక్రియ, కేంద్రాల్లో రైతులకు అందిస్తోన్న మౌళిక వసతులను కలెక్టర్ పరిశీలించి, పలు సూచనలు చేశారు. టోకెన్ విధానం అమలులో ఉందా అనే అంశాన్ని పర్యవేక్షిస్తూ, నియమ నిబంధనలు పక్కాగా పాటించాలని, టోకెన్ విధానాన్ని ఖచ్చితంగా అమలు చేస్తున్నారా, గోనె సంచులు సరిపడా అందుబాటులో ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కట్టుదిట్టంగా నిర్వహించాలని, ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల వివరాలు, వారు తీసుకువచ్చిన వడ్ల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, వడ్ల తేమశాతం ఎప్పటి కప్పుడు రికార్డ్ చేసి కొనుగోలు చేయాలని అన్నారు.మద్దతు ధరపై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని సూచించారు.







రైతుల ధాన్యాన్ని సమయానికి తూకం వేసి సంబంధిత మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులను ఎక్కువ సేపు వేచి ఉండే పరిస్థితులు రాకుండా కాంటాలు వేగంగా పూర్తి చేయాలని తెలిపారు.
కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వచ్చే ధాన్యం అంచనా ప్రకారం అవసరమైన వెయింగ్, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్, టార్పాలిన్, గన్ని సంచులు మొదలైన మౌళిక వసతుల ఏర్పాటు పకడ్బందీగా ఉండాలని అన్నారు. త్రాగు నీరు, వేసవి కాలం దృష్టా ఓఆర్ఎస్ ప్యాకెట్ లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా పటిష్ట రవాణా వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ ఇచ్చార్జ్ మేనేజర్ సునీల్ రెడ్డి,డిఆర్డీవో శ్రీరాం,జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, కూసుమంచి తహసీల్దారు సైదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాడు ప్రజలకు ధన్యవాదాలు

- తమిళనాడు సీఎం విజయ్ కి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రజా సంఘాలు



**నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు మే 13 ( ప్రజావాణి ):** శ్రీశైలం నియోజకవర్గం లో స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు విగ్రహానికి పూలమాల లేసి నివాళు లర్పించి అనంతరం తమిళనాడు ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన సీఎం విజయ్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ అంబేద్కర్ సెంటర్ కట్ చేయడం జరిగింది అనంతరం వై ఆశీర్వాదం లాయర్ మోహం వేముల శ్రీనివాసులు వారు మాట్లాడుతూ తమిళనాడు ప్రజలు ఎంతో తెలివి కలవాలని వాళ్ల రాష్ట్రంలో ప్రజా ప్రతినిధి విషయాల్లో ఎన్నో రకాల ఆలోచన చేస్తారని అందుకు ఉదాహరణ విజయం సీఎం చేయడం ఒక డ్రైవర్ ని ఆటో తోలుకున్న వాళ్ళని మున్సిపాలిటీలో పని చేసే వారిని ఎమ్మెల్యేల గెలిపించి వారిని అసెంబ్లీకి పంపడం భారతదేశంలో తమిళనాడు ప్రజల గొప్ప ఆలోచనకి అభినందనలు తెలియజేస్తూ మతోన్మాద శక్తులు ఎన్ని రకాల వత్తులు చేసిన విజయ్ ప్రభుత్వాన్ని నిలబెట్టుకున్నందుకు. అభినందనలు తెలియజేస్తున్నాం ఆంధ్ర తెలంగాణ ప్రజలు గాన ఇక్కడున్న పాలకవర్గాల ప్రభుత్వాలను పరిపాలన చేస్తున్న రెండు కులాల మధ్య సీఎం పీఠం లో కూర్చుంటున్నారని యువత ఆ వైపు ఆలోచించాలని పేదవాడు బడుగు బలహీన వర్గాలు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆకాంక్షని ఆలోచన నెరవేర్చాలని తమిళనాడులో ఎన్నో ఒడిదుడుకులను సీఎం అయినా విజయం రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలు తమ ఎన్నుకునే అభ్యర్థుల ఒక్కసారి ఆలోచన చేయాలని ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఏ వై ఎఫ్ లక్ష్మయ్య యేసయ్య విలేఖరి విజయ్ డాక్టర్ రెడ్డప్ప భూదాల డానియల్ నాగిళ్ల బాబు జెడ్డా పాపయ్య పి ప్రసాద్. జెడ్డా రవి. యువకులు తదితరులు పాల్గొన్నారు .

# నీట్ పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలి

- ఏఐఎఫ్డీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జన్ను రమేష్ డిమాండ్




**చెన్నారావుపేట మే 13 ప్రజావాణి :**నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరిపి, నిందితులను కఠినంగా శిక్షించాలని ఏఐఎఫ్డీఎస్ అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య వరంగల్ జిల్లా అధ్యక్షుడు జన్ను రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో ఏఐఎఫ్డీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.?ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నీట్ పరీక్ష నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా సుమారు 24 లక్షల మంది, తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 71 వేల మంది విద్యార్థులు ఎంతో కష్టపడి తమ భవిష్యత్తు కోసం ఈ పరీక్ష రాశారని గుర్తు చేశారు. పేపర్ లీకేజీల వల్ల విద్యార్థుల ఆశలపై కేంద్ర ప్రభుత్వం నీళు చల్లిందని, వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిందని విమర్శించారు.?బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనే పేపర్ లీకేజీలు జరగడం చూస్తుంటే దీని వెనుక ఉన్న కుట్రలు అర్థమవుతున్నాయని ఆయన ధ్వజమెత్తారు. జన్ను రమేష్ ప్రధానంగా జాతీయ పరీక్షల సంస్థ ఎన్టిఏబివిఫలమైనందున దానిని తక్షణమే రద్దు చేయాలని నీట్ పరీక్ష నిర్వహణ బాధ్యతలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకే అప్పగించాలి.లీకేజీకి బాధ్యులైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి.నష్టపోయిన విద్యార్థులందరికీ కేంద్రం తక్షణమే న్యాయం చేయాలి.?కీలకమైన వైద్య విద్య ప్రవేశ పరీక్షల్లో ఇటువంటి అవకతవకలు జరగడం వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు వ్యవస్థపై నమ్మకాన్ని కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# వడ్ల కొనుగోలు కేంద్ర అక్రమ ట్రక్ షీట్ల ద్వారా 8 లారీల వడ్ల లోడుల అక్రమ రవాణా ద్వారా ప్రజా ధనం లూటీ ఘటనపై తక్షణమే CBCID వారిచే విచారణ జరిపించాలి- బిజెపి పార్టీ డిమాండ్

మంథని మండలం మల్లేపల్లి గ్రామంలో గల వడ్ల కొనుగోలు కేంద్రంను అడ్డగా చేసుకుని అక్రమ ట్రక్ షీట్ ల ద్వారా 8 లారీల వడ్లలోడ్ల ను సుల్తానాబాద్ లో గల రైస్ మిల్లులకు అక్రమంగా రవాణా చేసి కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొట్టిన ఘటన పై బిజెపి పార్టీ ప్రతినిధి బృందం మల్లె పెల్లి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడి వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి నిరీక్షిస్తున్న రైతుల వడ్లను వెంటనే వడ్ల కాంటాల్లో ఎలాంటి కటింగ్ లేకుండా తొందరగా కాంటాలు పెట్టి లారీల ద్వారా వడ్లను తరలించాలని అధికారులను డిమాండ్ చేశారు. కాంటాలు కాక వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులు పడుతున్న కష్టాలపై ఆరా తీయడం జరిగింది మల్లె పెల్లి వడ్ల కొనుగోలు కేంద్రం ను అడ్డాగా చేసుకొని అక్రమ ట్రక్ షీట్ ల ద్వారా 8 లారీల వడ్లలోడ్ లను తరలించిన వైనం పై బిజెపి నాయకులు మాట్లాడుతూ ఈ ఘటనలో ప్రధాన సూత్రధారులు మరియు పాత్రధారులపై వారి ఆస్తులపై సిబిసిడి చే విచారణ జరిపించి చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. అనంతరం మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి =ఖా గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ



సందర్భంగా బిజెపి పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వడ్ల కొనుగోలు కేంద్రంను అడ్డగా చేసుకుని మహారాష్ట్ర సిరివంచ నుంచి సుల్తానాబాద్ రైస్ మిల్లులకు అక్రమ ట్రక్ షీట్ ల ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రం నుంచి ఎనిమిది లారీల వడ్ల రోడ్డులను అక్రమంగా రవాణా అయినట్టు టాస్క్ ఫోర్స్ అధికారులు నిర్ధారించిన సందర్భంగా ఇట్టి విషయంపై అధ్యయనం చేసి మంథని మండలంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న అనేక కొనుగోలు కేంద్రాల పైన జిల్లా కలెక్టర్ మరియు డివిజన్ స్థాయి సంబంధిత రెవిన్యూ అధికారులు మరియు రెవెన్యూ అధికారులు తక్షణమే నిఘా పెట్టి విచారణ జరిపి ఇంకా ఏమైనా అక్రమంగా ధాన్యం రవాణా అయిన లారీలు ఏమైనా ఉంటే వాటిని గుర్తించి వాటి నిర్వహణదారులైన ప్యాక్స్ సీఈఓ సూపర్వైజర్లు మరియు ప్యాక్స్ చైర్మన్, వైస్ చైర్మన్ మరియు పాలకవర్గం ఈ అక్రమ ధాన్యం రవాణా వెనకాల ఎంత పెద్ద నాయకులు ఉన్నా కూడా వదిలిపెట్టకుండా ఈ ఘటనపై సిబిసిఐడి వారిచే విచారణ జరిపించాలని బిజెపి పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అదేవిధంగా ప్యాక్స్ ఆధ్వర్యంలో గత ఆరు సంవత్సరాల నుంచి వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతలు చూసె వారిపై వారి ఆస్తులపై విచారణ జరిపించాలని చట్టపరంగా విచారణ జరిపి ఈ వ్యవహారంలో ఉన్న వారందరి పైన క్రిమినల్ కేసు నమోదు చేసి తక్షణమే బాధ్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేసి ప్రజాధనాన్ని కాపాడి రైతులకు న్యాయం చేయాలని భారతీయ జనతా పార్టీ బిజెపి పార్టీ మంథని కమిటీ తరపున డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మంథని మండల అధ్యక్షులు వీరబోయిన రాజేందర్, పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఎల్క సదానందం, బిజెపి సీనియర్ నాయకులు బూడిద తిరుపతి, మండల కార్యదర్శి బూడిద విష్ణువర్ధన్ పట్టణ ప్రదాన కార్యదర్శి సామల అశోక్ తదితరులు పాల్గొన్నారు

# ఆంజనేయ విగ్రహా ప్రతిష్ట కార్యక్రమములో పాల్గొన్న

- మాజీ శాసన సభ్యుడు దాసరి మనోహరెడ్డి





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 13**ఎలిగేడు మండలంలోని ముప్పిరితోట గ్రామంలో నూతనంగా నిర్మించిన హనుమాన్ ఆలయంలో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొని శ్రీ ఆంజనేయ స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించేందుకు ఆలయాలు ముఖ్యపాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రజలు సుఖశాంతులతో ఉండాలని శ్రీ ఆంజనేయ స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ స్రవంతి మోహన్ రావు, మండల అధ్యక్షుడు రాంరెడ్డి, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, యువకులు, మహిళలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దళితుల వరి పంట కోసుకపోయిన నింధితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్.

**రాయపోల్.మే. 13( ప్రజావాణి ):**ఆరుకాలం కష్టపడి పండించిన వరి పంటను తీరా కోతకోసే సమయానికి అర్ధరాత్రి పంటను కోసుకపోయిన దుండగులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ డిమాండ్ చేశారు. బుధవారం దౌల్తాబాద్ మండలం శేరిపల్లి బందారం గ్రామానికి చెందిన దళితుడైన ఎల్లయ్య భూమిలో సాగుచేసిన వరి పంటను కోసుకుపోయిన బాధిత కుటుంబాన్ని దళిత బహుజన ఫ్రంట్ నిజానిర్ధారణ బృందం కలిసి వివరాలను బృందం సేకరించారు.ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ మాట్లాడుతూ శేరిపల్లి బందారం గ్రామానికి చెందిన దళితుడైన పొట్టోళ్ల ఎల్లం కుటుంబానికి చెందిన 264/52 ఆ సర్వే నెంబర్ లోని 1.20 గుంటల భూమిలో వేసుకున్న వరి పంటను ఆధిపత్య వర్గానికి చెందిన పాతూరి నర్సింహారెడ్డి అర్ధరాత్రి వరి పంటను అప్పు కింద కోసుకుపోయాడని తెలిపారు. దళితుడైన ఎల్లం గత కొన్ని సంవత్సరాలు కింద నరసింహారెడ్డి దగ్గర జీతం



ఉండి కొంత డబ్బును అప్పు తీసుకోగా రెండు లక్షల నుండి అప్పుకు మిత్తిమీద మిత్తి పెంచి 11 లక్షల అప్పు చెల్లించాలని, అక్రమంగా చట్ట విరుద్ధంగా తన కుటుంబానికి ఉన్న అసైన్డ్ భూమిని కుదవ పెట్టుకొని అన్యాక్రాంతానికి పాల్పడుతున్నాడు. ఈ అన్యాయంపై బాధిత కుటుంబం న్యాయస్థానానికి వెళ్లగా ఈ అసైన్డ్ భూమి దళిత కుటుంబానికే చెందుతుందని న్యాయస్థానం తీర్పు ఇవ్వగా, ప్రభుత్వం సైతం పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేసిందన్నారు. 2025 నుండి మూడు పంటలు దళిత కుటుంబం సాగు చేస్తుందని వివరించారు. అయినప్పటికీ ఈనెల 4 వ,7 వ తేదీలలో రాత్రి దొంగ లాగా వచ్చి దళితుడి పంటను కోసుకోపోయాడన్నారు. ఎల్లం పంటను కోసుకుపోయిన నిందితులపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబం దౌల్తాబాద్ ఎస్సై కి ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని విమర్శించారు. బాధిత కుటుంబం పోలీసుల ఉన్నతాధికారులకు విన్నవించినప్పటి కూడా నిందితులపై కేసు నమోదు చేయలేదని ఆరోపించారు. ఈ ఘటనపై దౌల్తాబాద్ ఎస్సై కి బాధిత కుటుంబం బుధవారం మరో ఫిర్యాదు అందజేయడం జరిగిందన్నారు.నిందితులపై ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం మరియు బిఎన్ఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నిందితులు కోసుకుపోయిన పంటను తిరిగి దళిత కుటుంబానికి అందజేయాలని కోరారు. ఈ ఘటనలో పోలీసులు నిర్లక్ష్యం చేస్తే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా కార్యదర్శి వేణు తదితరులు పాల్గొన్నారు.

# మోటర్ సైకిల్ ను కారు ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలు.

**తవణంపల్లి మే 13 ప్రజావాణి :** తవణంపల్లి మండలంలోని అరగొండ చిత్తూరు రహదారిపై బుధవారం ఉదయం 9 గంటల 10 నిమిషాలకు, గల్లా వాళ్ల ఊరు గ్రామం సమీపంలో అరగొండ వైపు రిజిస్ట్రేషన్ నెంబర్ AP 03 BS 7311 గల నిందితుడైన కారు డ్రైవర్ అజాగ్రత్తగా నడుపుతూ ఎదురుగా వస్తున్న యమహా మోటార్ సైకిల్ రిజిస్ట్రేషన్ నెం.AP 03 CA 6991 గల మోటార్ సైకిల్ నడుపుతున్న మురళి, అతనితోపాటు వెనుక కూర్చున్న చరణ్, ను ఢీకొట్టడంతో అక్కడికక్కడే కింద పడిపోవడం జరిగింది. అనంతరం మోటార్ సైకిల్ నడుపుతున్న మురళి అనే వ్యక్తికి కుడి చేయి కుడికాలు మరియు పాదానికి తీవ్ర రక్తస్రావ గాయాలయ్యాయి. అలాగే వెనుక వైపు కూర్చున్న చరణ్ కి కుడి కాలికి తీవ్ర రక్తస్రావ గాయాలు కావడంతో, వెంటనే వారిని అత్యవసర వైద్య చికిత్స కోసం 108 అంబులెన్స్ ద్వారా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.



# సింగరేణి కాలనీలో చేపల పెంపకం

- యువతకు ఉపాధి కల్పించాలి.
- చేపల పెంపకం ద్వారా కనీసం 50 మందికి జీవనోపాధి కల్పిన లక్ష్యం.
- బొగ్గు తవ్వకాలు పూర్తైన తర్వాత మిగిలిన చెరువును ఉపాధి వనరుగా మార్చాలి.
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఐడీఓసీలో మత్స్యశాఖ అధికారులతో సమావేశం.





**పెద్దపల్లి,మన సమగ్ర ప్రజావాణి మే 13:**సింగరేణి కాలనీలో చేపల పెంపకం ద్వారా యువతకు ఉపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు.బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో మత్స్యశాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాబార్డ్ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చేపల పెంపకం, చేపల సాగు విధానాలపై వివరంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. రామగుండం సింగరేణి కాలనీలో బొగ్గు తవ్వకాలు పూర్తైన తర్వాత అక్కడ మిగిలిన చెరువును బొమ్మ చేపల పెంపకానికి వినియోగించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు .చేపల పెంపకం ద్వారా కనీసం 50 మందికి జీవనోపాధి , ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. మత్స్యశాఖ నిపుణుడు సాయికృష్ణ ప్రాజెక్టు డీపీఆర్‌పై వివరాలు వెల్లడించినట్లు తెలిపారు. బొమ్మ చేపల పెంపకానికి సిద్ధంగా ఉన్న యువతను గుర్తించాలని జిల్లా మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు.వచ్చే 20 రోజుల్లో ప్రాజెక్టును గ్రౌండింగ్ చేసి,అవసరమైన ప్రణాళికలు,లబ్ధిదారుల గుర్తింపు తదితర ప్రక్రియలను పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి పి. నరేష్ కుమార్ నాయుడు, ఎల్‌డీఎం వెంకటేష్,కేవీకే రామగుండం శాస్త్రవేత్తలు, డీడీఎం నాబార్డ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పలాస డివిజనల్ డివిజన్లో బడి బస్సులు ఎంత భద్రం!?

- కాలము చెల్లిన వాహనాలు నడుస్తున్న స్కూల్ బస్సులు
- సామర్థ్యానికి మించి విద్యార్థులు తో నడుస్తున్న స్కూల్ బస్సులు...
- ప్రాణనష్టము జరిగితే చర్యలు తీసుకుంటారా ?..

**పలాస ప్రజావాణి ప్రతినిధి :** శ్రీకాకుళం జిల్లాలోని పలాస డివిజన్ లో ఉన్న ప్రైవేటు కాలేజీలు, స్కూళ్ల బస్సుల్లో బడులకు వెళుతున్నారు. జూన్ నెలలో ప్రారంభము కానున్న ప్రైవేట్ కాలేజీలు అలాగే స్కూళ్ల లో ఉన్న బస్సులు ఎంతవరకు భద్రంగా ఉన్నాయో అనే విషయాన్ని గుర్తించాలని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. బస్సుల్లో నిబంధనలకు విరుద్ధంగా బస్సులు నడుపుతున్నారని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.. డ్రైవర్లు పరిమితికి మించి విద్యార్థులను బస్సులో ప్రయాణం చేస్తున్నరన్న ఆరోపణలు ఉన్నాయి .ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు ఆయా పాఠశాలల బస్సుల్లో బడులకు వెళుతున్నారు. తమ పిల్లలను తీసుకువెళుతున్న ఆ బస్సులు కండిషన్‌పై తల్లిదండ్రుల్లో ఒకింత ఆందోళన ఉంది. బస్సుల్లో 25 నుంచి 40 వరకు సీటింగ్ సామర్థ్యం ఉండగా 40 నుంచి 60 మంది విద్యార్థులను ఎక్కించుకుంటున్నారు. ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే పెద్ద మొత్తంలో వి ప్రాణనష్టం జరిగే అవకాశం ఉంది. అయినా ఆర్టీఏ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి.




నిబంధనలు ఇలా ఉన్నాయి

మోటారు వాహన చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ ఫిట్నెస్ సర్టిఫికెట్, పర్మిట్ పన్ను చెల్లింపు, పొల్యూషన్ కంట్రోల్ సర్టిఫికెట్, తో పాటు డ్రైవర్లకు లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి, డ్రైవర్ల ఫోటోను తప్పనిసరిగా బస్సులో ఏర్పాటు చేయాలి అద్దాలకు గ్రిల్స్ అమర్చాలి డ్రైవర్ కు 60 ఏళ్లు మించరాదు .. ప్రతి బస్సులోను విద్యార్థులకు సంబంధించిన అ అటెండెంట్ ఉండాలి.ప్రతినెల స్కూల్ ప్రిన్సిపాల్ అలాగే పేరెంట్స్ కమిటీ తప్పనిసరిగా బస్సులను తనిఖీ చేయాలి. పరిమితికి మించి విద్యార్థులును ఎక్కించరాదు.. బస్సులకు తప్పనిసరిగా పసుపు రంగు వేయాలి ..పాఠశాల పేరు సెల్ నెంబరు పూర్తి చిరునామా బస్సు ఎడమవైపు కనిపించేలా తెలియజేయాలి.. డ్రైవర్లకు మూడు నెలలకు ఒకసారి బీపీ షుగర్ వ్యాధి గురించి చెక్ చేయాలి.

డివిజెన్లో బడి బస్సులు భద్రత పై అధికారులు చర్యలు తీసుకోవాలి..

పలాస డివిజెన్లో బడి బస్సులు భద్రత పై అధికారులు చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు. ఏటా లక్షలు రూపాయలు వ్యయము చేసి బడి బస్సుల్లో విద్యార్థులకు ప్రైవేటు







కాలేజీలు, స్కూళ్లు కు తమ పిల్లలను వధువు కోసం పంపిస్తున్నామని అందువల్ల అధికారులు జోక్యం చేసుకొని పలాస డివిజెన్లో నీ బడి బస్సులు భద్రత పై అధికారులు చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు..అధికారులూ తనిఖీలు చేసి ఫిట్ నెస్ అనుమతి ఇవ్వాలనీ విద్యార్థులు తల్లి తల్లిదండ్రులు అలాగే ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

# పేద ప్రజలకు తనవంతు సహాయం చేస్తా: గుర్రాల విష్ణు వర్ధన్ రెడ్డి

- వివాహానికి పూస్తే మెట్టెలు బహుకరణ





**షాబాద్, మే 13 ( ప్రజావాణి):** షాబాద్ మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ ఇంచార్జి గుర్రాల విష్ణు వర్ధన్ రెడ్డి మరోసారి తన సేవా భావాన్ని చాటుకున్నారు. గ్రామానికి చెందిన ఓ నిరుపేద కుటుంబంలో జరగనున్న వివాహానికి అవసరమైన పూస్తే మెట్టెలను బుధవారం బహుకరించి ఆ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచారు. ఈ సందర్భంగా గుర్రాల విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామంలోని పేద ప్రజలకు ఎప్పుడూ తనవంతు సహాయం అందిస్తానని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వివాహం వంటి శుభకార్యాల్లో సహాయం చేయడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని అన్నారు.పూస్తే మెట్టెలను అందుకున్న కుటుంబ సభ్యులు గుర్రాల విష్ణు వర్ధన్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సహాయం తమకు ఎంతో ఉపయోగపడిందని,ఆయన ఎల్లప్పుడూ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామి అవుతున్నారని కొనియాడారు. గ్రామ ప్రజలు కూడా గుర్రాల విష్ణు వర్ధన్ రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.

# పాపయ్యపేట పల్లె దవాఖానాకు మహార్దశ

- డాక్టరును నియమించాలని ప్రజల విన్నపం



**చెన్నారావుపేట మే13 ప్రజావాణి :** బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సహకారంతో నిర్మించిన పాపయ్యపేట పల్లె దవాఖానా నేడు ప్రజలకు ఆశాదీపంగా మారింది. ఏఎన్ఎం బోడ క్రాంతి, ఆశా వర్కర్ల కృషితో గ్రామంలో నిత్యం ఉచితంగా షుగర్ పరీక్షలు, టీకాలు, మందులు అందుతుండటంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వైద్య సేవలు మరింత చేరువవుతున్న తరుణంలో, ఇక్కడ ఒక శాశ్వత డాక్టరును నియమిస్తే బాగుంటుందని గ్రామస్తులు కోరుతున్నారు. మెరుగైన వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా ఉన్నతాధికారులు స్పందించి డాక్టరును కేటాయించాలని విన్నవిస్తున్నారు.

# ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా గుడిపూడి బుచ్చి రామయ్య పదవి ప్రమాణ స్వీకారం

- కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి అధ్యక్షుడు నూతి సత్యనారాయణ,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు





**ముదిగొండ ప్రతినిధి మే 13 ప్రజావాణి** ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామంలో నూతనంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా గుడిపూడి బుచ్చిరామయ్య పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు.డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల నూతన అధ్యక్షుడిగా నియమితులైన బుచ్చిరామయ్య చేత ప్రమాణ స్వీకారం చేయించారు..ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతిపక్షాలు ఆపోహలు సృష్టించి రైతులతో ఆందోళన చేస్తున్నారని, రైతు పండించిన ప్రతి గింజను కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అపోహాలు నమ్మొద్దని అన్నారు.కష్టసుఖాల్లో పార్టీకి అండగా నిలుస్తారో వారిని తప్పనిసరి పార్టీ గుర్తిస్తుంది. ప్రతి ఒక్కరు పార్టీ కోసం పని చేయాలి,ప్రభుత్వ పథకాలను ప్రజలోకి తీసుకెళ్లాలి అని రాయల నాగేశ్వరరావు కొనియాడారు.ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెజెండ్ల సాయి,బుల్లెట్ బాబు,సర్పంచ్ కందుల బాలచందర్,పసుపులేటి దేవేందర్, పల్లపాటి క్రిష్ణ,సామినేని వెంకటేశ్వరరావు,మల్లెల అజయ్,ముదుముంతల గంగారాజు,అజ్గర్,అయినాల నరసింహారావు, రాఘవ, ధర్మా నాయక్,గూడు సాహెబ్,వట్టికూటి ఉపేందర్, దొంతగాని నాగరాజు, ఉసికల రమేష్, వడ్డెల్లి వీర రాఘవులు,చెరుకుపల్లి రాంబాబు, గంటా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తు జవాబుదారీతనంతో మూడు నెలల్లో పరిష్కారానికి చర్యలు

- రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- జూన్ 2 నుంచి రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రారంభం

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమం సమర్థవంతమైన వేదికగా నిలుస్తోందని, ప్రతి దరఖాస్తు జవాబుదారీ తనంతో మూడు నెలల్లోగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం కూసుమంచి మండలం జీళ్లచెరువులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లోనే అధికారులను ప్రజల వద్దకు పంపించి సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కార చర్యలు చేపట్టామని తెలిపారు.ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టి ప్రతి మండలాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని చెప్పారు. ఇప్పటివరకు 10 క్లస్టర్ల కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని పేర్కొన్నారు.ప్రతి దరఖాస్తుపై అధికారులకు పూర్తి జవాబుదారీతనంతో పనిచేయాల్సి ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తామని, మరికొన్ని సమస్యలకు కొంత సమయం పట్టవచ్చని తెలిపారు. అయితే ప్రతి అర్హత గల దరఖాస్తును నిబంధనల ప్రకారం మూడు నెలల్లోగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటా మని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.రైతులను ఆదుకునేందుకు 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, రైతు భరోసాను ఎకరాకు 12 వేల వరకు పెంచామని తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తూ, సన్న వడ్లకు ఎంఎస్పీతో పాటు క్వింటాల్‌కు 500 బోనస్ కూడా అందిస్తున్నామని చెప్పారు.



గత పదేళ్లలో పేదలకు ఇళ్లు ఇవ్వలేదని, అయితే తమ ప్రభుత్వం తొలి దశలోనే 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు. ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేస్తున్నామని చెప్పారు. జూన్ 2 నుంచి రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రారంభమవుతుందని, అనంతరం మూడవ, నాల్గవ విడతల ఇళ్లను కూడా మంజూరు చేస్తామని వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందిస్తామని స్పష్టం చేశారు.ప్రజాదర్బార్ కార్యక్రమాల్లో ఎక్కువగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు వస్తున్నాయని, గత ప్రభుత్వం ఇళ్లు నిర్మించకపోవడమే దీనికి కారణమని పేర్కొన్నారు. ప్రభుత్వం నిధులను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తుండటంతో ప్రజల్లో విశ్వాసం పెరిగిందన్నారు.ధరణి సమస్యలన్నింటినీ భూ భారతి ద్వారా పరిష్కరిస్తామని, సాదా బైనామా దరఖాస్తులను కూడా ప్రభుత్వం అర్హత ప్రకారం పరిష్కరిస్తుందని మంత్రి తెలిపారు. రాబోయే నెల రోజులలో పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడతామని వెల్లడించారు.నిరుద్యోగ యువతకు 70 వేల ఉద్యోగాలు కల్పించామని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి, ఎలాంటి లీకులు లేకుండా ప్రతిభావంతులైన అభ్యర్థులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.డబుల్ ఇంజన్ సర్కారు రాష్ట్రాల్లో జరిగిన నీట్ పరీక్ష పేపర్ లీక్ కారణంగా దేశ వ్యాప్తంగా 23 లక్షల మంది విద్యార్థులు ఇబ్బందు లు ఎదుర్కొన్నారని,తెలంగాణలో సుమారు 70 వేల మంది విద్యార్థులు ప్రభావితమయ్యారని పేర్కొన్నారు. నీట్ పేపర్ లీక్‌కు కారణమైన వారిపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వ హయాంలో గ్రూప్ పరీక్షల పేపర్ లీకులు, ఇంటర్ మూల్యాంకన లోపాల కారణంగా అనేక మంది





విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి, ఎలాంటి లీకులు లేకుండా ప్రతిభావంతులైన అభ్యర్థులకు న్యాయం జరిగేలా చేసి 70 వేల ఉద్యోగాలు కల్పించామని మంత్రి పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ప్రతి దరఖాస్తు సమస్యల పరిష్కారానికి నిరంతర ఫాలోఅప్ నిర్వహిస్తామని తెలిపారు.ప్రజలు కూడా సహకరించి తమ సమస్య ల పరిష్కారానికి ముందుకు రావాలని కోరారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై ఆనందం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరై తమ కుటుంబానికి సొంతింటి కల నెరవేరిందని లబ్ధిదారులు తెలిపారు. మహిళా సంఘాలకు వడ్డీ రహిత రుణాలు అందడంతో ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతోందని మహిళలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పిట్టల విజయమ్మకు పెద్ది నివాళి



**చెన్నారావుపేట మే 13 ప్రజావాణి :** సీనియర్ జర్నలిస్ట్ పిట్టల కుమారస్వామి తల్లి విజయమ్మ ప్రథమ వర్ధంతి బుధవారం మండల కేంద్రంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై, విజయమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుమారస్వామి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కందకట్ల సాంబయ్య, నాయకుడు గట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గెస్ట్ హౌస్‌లో ఎంపీ వంశీ మీడియ సమావేశం





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 13.** ఈ సందర్భంగా ఆయన పలు అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు.తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నిధుల కేటాయింపుల్లో వివక్ష చూపుతోందని ఆయన ఆరోపించారు. బీహార్, యూపీ వంటి రాష్ట్రాలకు అధిక నిధులు కేటాయిస్తున్నారని, తెలంగాణకు రావాల్సిన నిధుల్లో కోత విధిస్తున్నారని అన్నారు. రాష్ట్రం నుంచి కేంద్రానికి అధిక పన్నులు చెల్లిస్తున్నప్పటికీ న్యాయమైన వాటా ఇవ్వడంలో అన్యాయం జరుగుతోందని తెలిపారు.డిలిమిటేషన్ అంశంపై కూడా కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకించామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణకు రావాల్సిన కొన్ని పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలించారని విమర్శించారు.రామగుండం యూరియా ఉత్పత్తి విషయంలో నిర్లక్ష్యం కారణంగా రైతులకు యూరియా కొరత ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మంచిర్యాల జిల్లాకు సంబంధించిన ధాన్యం కొనుగోలులో కొన్ని సమస్యలు ఉన్నాయని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు పని చేయాలని సూచించారు.పెద్దపల్లి జిల్లాలో గోదాంల సామర్థ్యం ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో వినియోగం జరగడం లేదని ఆయన అన్నారు. మిగతా జిల్లాలకు కేటాయించిన ధాన్యాన్ని సమర్థవంతంగా తరలించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.రైతుల సమస్యలపై తాను ఎప్పటికీ గట్టిగా ప్రశ్నిస్తానని, అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల కోసం పోరాడుతానని తెలిపారు. అధికారులు రాజకీయాలకు దూరంగా ఉండి ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని సూచించారు.రాజకీయ పరిణామాలపై స్పందిస్తూ, ఇటీవల జరిగిన ఎన్నికలు మరియు ఇతర అంశాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అలాగే పలు ఆరోపణల విషయంలో చట్టం తన పని తాను చేసుకుంటుందని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో సజ్జత్ స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా నిమజ్జనం జరపాలి.

- తవణంపల్లి ఎస్సై రమేష్ బాబు.



**తవణంపల్లి మే 13 ప్రజావాణి.** తవణంపల్లి మండల కేంద్రంలోని దిగువతడకర గ్రామంలో గంగమ్మ జాతర ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని తవణం పల్లి ఎస్సై రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతియుతంగా నిమ జ్జనం జరపాలని, ఎవరైనా జాతరలో గొడవలు, అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రజలందరూ సహకరించాలని తవణంపల్లి ఎస్సై కోరారు.

# ఎదురబోయిన వెంకటయ్య ముదిరాజ్ మృతికి నివాళులు





**చెన్నారావుపేట మే 13 ప్రజావాణి** :మండలంలోని ఎల్లయ్యగూడెం గ్రామానికి చెందిన ఎదురబోయిన వెంకటయ్య ముదిరాజ్ ఇటీవల మృతి చెందగా, వారి ఐదవ రోజు కర్మ పంచమదినం సందర్భంగా మెపా రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు పొన్నం రాజు నివాళులర్పించారు. వెంకటయ్య చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం ఆయన కుమారులు వీరస్వామి, శ్రీనివాస్లను పరామర్శించారు. ఈ సందర్భంగా పులి దేవేందర్ మాట్లాడుతూ.. ముదిరాజులు ఏ పార్టీలో ఉన్నా, కష్ట సమయాల్లో ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సంతోష్, మహేందర్, విష్ణు, శ్రీనివాస్, మల్లయ్య, శివాజీ, సాంబయ్య తదితర ముదిరాజ్ సంఘం నేతలు పాల్గొన్నారు.

# విజయ ముదిరాజ్ ప్రథమ వర్ధంతి

- విజయ ముదిరాజ్ సేవలు చిరస్మరణీయం: పులి దేవేందర్





**చెన్నారావుపేట మే 13 ప్రజావాణి** మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, మెపా గౌరవాధ్యక్షులు పిట్టల కుమార్ తల్లి విజయ ముదిరాజ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు పొన్నం రాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ.. సమాజ సేవలో పిట్టల కుమార్ చేస్తున్న కృషి అభినందనీయమని, వారి కుటుంబానికి మెపా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో విజయ భర్త సమ్మయ్య, కుమారులు కుమార్, రాజు, మనవలు అక్షిత, హేమంత్, కోటి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రజక వాడ ఉస్మానిపుర వడ్లవాడలో మంచినీటి వసతి కోసం ప్రత్యేక చర్యలు.



**మంథని. మన ప్రజావాణి.**మంతని మున్సిపల్ చైర్మన్ ఒ డ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంథని మున్సిపల్ పరిధిలోని తొమ్మిదవ రజక వాడ ఉస్మాన్పుర వడ్లవాడ ప్రాంతాల్లో చాలా కాలంగా కొనసాగుతున్న మంచినీటి కుళాయిల సమస్యలను పరిష్కరించే చర్యలు చేపట్టారు ఈ ప్రాంతాల్లో పైప్ లైన్ సమస్యల కారణంగా ప్రజలకు సరైన విధంగా మంచినీరు అందక ఇబ్బందులు ఎదురవుతుండగా వార్డు ప్రజలు ఈ విషయాన్ని పాలకవర్గం దృష్టికి తీసుకురావడంతో తక్షణమే కుళాయిల పైపులైను మరమ్మతులు చేపట్టి కుళాయిల ద్వారా ప్రజలకు సమృద్ధిగా మంచి నీరు అందే విధంగ ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది సమస్య పరిష్కరించినందుకు వార్డు ప్రజలు చైర్మన్ గారికి మరియు మున్సిపల్ పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు

# ఆలయప్రాంగణములోని వీరభద్రస్వామికి విశేష పూజలు



**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 13 (ప్రజావాణి)**లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (13.05.2026) సాయంకాలం ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామి వారికి (జ్వాలావీర భద్రస్వామివారికి) విశేషపూజలను నిర్వహిస్తోంది. ఆలయప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోర వీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది.కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేషఅభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది.ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ,భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి.ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది.కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహా గణపతిపూజను నిర్వహించబడుతుంది.తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది.

# కన్నాల వెంకటేశ్వర స్వామి దేవాలయానికి వెండి పాత్ర బహుకరణ.



**మంథని. మన ప్రజావాణి.** మంథనిమండలం కన్నాల గ్రామంలో ఈరోజు ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయానికి మంతని కి చెందిన డాక్టర్ భాస్కర్ లావణ్య దంపతులు తీర్థానికి వెండి పాత్రను కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య చేతుల మీదుగా దేవస్థానానికి బహుకరించడం జరిగింది . వారికి ప్రత్యేక ధన్యవాదములు ఈ కార్యక్రమంలో కన్నా ల మాజీ ఎంపీటీసీ ప్రసాదరావు దంపతులు మరియు ముసుగుల జగ్గారెడ్డి సత్యనారాయణ మేకల రాజయ్య భక్తులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పాత చట్టాన్నే కొనసాగించాలి

- కేంద్ర ప్రభుత్వ వైఖరిపై వ్యవసాయ కార్మిక సంఘం ఆగ్రహం
- 15న గ్రామీణ బంద్ను జయప్రదం చేయండి
- ఎంపీడీవోకు సమ్మె నోటీసు అందజేత



**చెన్నారావుపేట మే 13 (ప్రజావాణి):**కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో తీసుకువచ్చిన మార్పులను నిరసిస్తూ, పాత చట్టాలనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం చెన్నారావుపేట ఎంపీడీవో శివానంద్కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు నమిండ్ల స్వామి మాట్లాడుతూ.. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గ్రామీణ పేదల జీవనాధారమైన ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. కొత్తగా తీసుకువచ్చిన నిబంధనల వల్ల కూలీలకు పనులు దొరకని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కోసం సంఘం నాయకులు పలు డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు. ప్రస్తుత ధరల దృష్ట్యా రోజువారీ వేతనాన్ని రూ. 600లకు పెంచాలని ?పాత పద్ధతిలోనే కేంద్ర ప్రభుత్వం నేరుగా 90 శాతం నిధులు విడుదల చేయాలని?కూలీలను ఇబ్బంది పెడుతున్న ఎన్ ఎం ఎం ఎస్ రెండుసార్లు ఫోటోలు తీసే విధానంను వెంటనే రద్దు చేయాలని ?పెండింగ్లో ఉన్న ఉపాధి హామీ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని?పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా పునరుద్ధరించే వరకు పోరాటం ఆపబోమని స్వామి స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ఈనెల 15న చేపట్టే గ్రామీణ బంద్ ను మండలంలోని వ్యవసాయ కార్మికులు, కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కూలీల కన్వీనర్ మొగులోతు శారద, మండల అధ్యక్షురాలు బూడిద యాదమ్మ, సరూప, మండల కార్యదర్శి బల్లె చంద్రకళ, సహాయ కార్యదర్శి మాదాసి రజిత తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం.. నల్లల బావి పై నీడలు!

- పంచాయతీ కార్యదర్శి బాధ్యతారాహిత్యంపై గ్రామస్థుల ఆగ్రహం
- ఇష్టారాజ్యంగా మోటార్లు.. సామాన్యులకు తప్పని నీటి కష్టాలు
- న్యాయం చేయాలని ఎంపీడీఓ, ఎంపీఓలకు విన్నపం





**చెన్నారావుపేట మే 13 ప్రజావాణి** :మండలంలోని చెరువుకొమ్ము తండాలో తాగునీటి సమస్య జటిలమవుతోంది. గ్రామ ప్రజలందరికీ ప్రాణాధారమైన నల్లలబావి విషయంలో స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి అనుసరిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల సమస్యను పరిష్కరించాల్సింది పోయి, బాధ్యతారాహిత్యంగా సమాధానం చెప్పడంపై తండా వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.?గ్రామంలోని నల్లబావి నుంచి కొందరు వ్యక్తులు భారీ మోటార్లు ఏర్పాటు చేసుకుని నీటిని తోడేస్తుండటంతో సామాన్య ప్రజలకు చుక్క నీరు అందడం లేదు. ఇదే విషయాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లగా.. నల్లల బావికి మాకు సంబంధం లేదు.. ఎవరైనా మోటార్లు వేసుకోవచ్చు అంటూ సమాధానం చెప్పడం గమనార్హం. అసలు గ్రామ వనరులపై పంచాయతీకి నియంత్రణ లేకపోతే ఇక నిబంధనలు ఎందుకని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సర్పంచ్కే సంబంధం అంటూ కార్యదర్శి తప్పించుకోవడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని తండా వాసులు మండిపడుతున్నారు.?ప్రజా వనరు అయిన బావిలో ఎవరికి వారు ఇష్టానుసారం మోటార్లు వేసుకోవడం వల్ల నీటి మట్టం పడిపోవడమే కాకుండా, సాధారణ ప్రజలకు తాగునీరు దొరకని పరిస్థితి ఏర్పడింది. గ్రామంలో జరిగే పనులపై, వనరుల వినియోగంపై కనీస అవగాహన లేని కార్యదర్శిని తాము ఎక్కడ ప్రశ్నించాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల చేతులు దులుపుకునే ధోరణి వల్ల నీటి సమస్య మరింత తీవ్ర రూపం దాల్చుతోంది.?ఉన్నతాధికారులు స్పందించాలి?తాగునీటి హక్కును కాలరాస్తున్న అక్రమ మోటార్లను వెంటనే తొలగించాలని, నీటి పంపిణీలో సమానత్వం పాటించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రజల సమస్యలపై స్పష్టత ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై ఎంపీడీఓ ఎంపీఓ తక్షణమే స్పందించి తమకు న్యాయం చేయాలని చెరువుకొమ్ము తండా ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఘనంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు జన్మదిన వేడుకలు

- బొమ్మల గుడి శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి పంపిణీ
- కార్యకర్తలకు అండగా వుండే నాయకుడు సంపత్ రావు
- బిజెపి కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు







**జమ్మికుంట మే 13 (ప్రజావాణి )** బీజేపీ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు బీజేపీ శ్రేణులు జమ్మికుంట పట్టణంలోని శివాలయం(బొమ్మల గుడి)లో అన్నధానం నిర్వహించిన అనంతరం స్థానిక గాంధి చౌరస్తాలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదినవేడుకలు జరుపుకున్నారు ఈ సందర్బంగా బీజేపీ జమ్మికుంట పట్టణ మాజీ అధ్యక్షుడు జీడీ మల్లేష్ మాట్లాడుతూ ఎర్రబెల్లి సంపత్ రావువిద్యార్థి దశలోనే సామాజిక చైతన్యంతో ముందుకు వచ్చి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) లో చేరి విద్యార్థుల సమస్యల పైన ఉద్యమించాడనితెలిపారుబీజేపీలో తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించి జమ్మికుంట మండల బీజేవైఎం అధ్యక్షుడు గా బిజెపి మండల అధ్యక్షులుగా అనేక సంవత్సరాలు పార్టీ పటిష్ఠతకు పనిచేసాడని మల్లేష్ గుర్తు చేశాడు.బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా యువతలో నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తూ జాతీయ భావజాలంతో సేవా కార్యక్రమాలు చేపట్టారనివారి క్రమశిక్షణకృషి పట్టుదల నిబద్ధత గుర్తించిన బిజెపి నాయకత్వం గతంలో అతనికి బిజెపి జిల్లా కార్యదర్శిగాబిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా బాధ్యతలు అప్పజెప్పారని ఇచ్చిన ప్రతి బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తిస్తూ పార్టీ బలోపేతానికి సంపత్ రావు కృషి చేసాడని మల్లేష్ కొనియాడారుగ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ అభివృద్ధి సామాజిక సేవా కార్యక్రమాలు ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా పాల్గొంటూ ప్రజల మన్ననలు పొందుతున్న నాయకుడు సంపత్ రావు అని కితాబిచ్చాడుఈ శుభ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు పార్టీ కార్యకర్తలు అభిమానులు సంపత్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు రాబోయే రోజుల్లో సంపత్ రావు ఆయురారోగ్యాలతో ఉండి మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని మలేష్ భగవంతున్నీ ప్రార్ధించారుఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ అధ్యక్షులు జీడి మల్లేష్ పల్లపు రవి కొమ్ము అశోక్ మేక సుధాకర్ రెడ్డి కొండ్లె నాగేష్ తూడి రవిచంద్ర రెడ్డి ఉడుగల మహేందర్ కొండపర్తి ప్రవీణ్ పోడేటి అనిల్ మురికి మహేష్ యాంసాని సమ్మయ్య అప్పల రవీందర్ ఎర్ర వెంకటేష్ బొజ్జ శరత్ లకిడి రాజు గడ్డం శ్రీ వర్ధన్ పల్లబోయిన పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రశ్నపత్రం లీక్ వివాదం నేపథ్యంలో నీట్-యూజీ పునఃపరీక్షను త్వరగా నిర్వహించాలని కోదాడ కంటెస్టెడ్ ఎమ్మెల్యే సోంపంగి అఖిల్ డిమాండ్.



**కోదాడ, మే 13 / ప్రజావాణి :**ప్రశ్నపత్రం లీక్ అయిందన్న ఆరోపణల నేపథ్యంలో, మే 3, 2026న జరగాల్సిన నీట్-యూజీ (నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ -- అండర్ గ్రాడ్యుయేట్) 2026 పరీక్షను జాతీయ పరీక్షల ఏజెన్సీ (ఎన్‌టీఏ) రద్దు చేయడంతో, అత్యంత భద్రత, పారదర్శకతతో త్వరగా తిరిగి పరీక్ష నిర్వహించాలని కోదాడ కంటెస్టెడ్ ఎమ్మెల్యే సోంపంగి అఖిల్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం, ఎన్టిఎ మరియు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ తక్షణమే స్పందించాలని వారు అన్నారు. మెడికల్ కోచింగ్ మాఫియా ఆటల కోసం విద్యార్థులు, తల్లిదండ్రుల కష్టాన్ని బలి చేయకూడదని ఆయన ఆరోపించారు. లక్షలాది మంది విద్యార్థులు సంవత్సరాల తరబడి పగలూ రాత్రీ కష్టపడి చదువుకున్నారు. తల్లిదండ్రులు తమ ఆస్తులు, ఆరోగ్యం, భవిష్యత్తును పణంగా పెట్టారు. కార్పొరేట్ కోచింగ్ మెడికల్ మాఫియా వారిని దారుణంగా మోసం చేసి, ద్రోహం చేసింది. 'గెస్ పేపర్'లో 100–150 ప్రశ్నలను జతపరచడం అనేది ఒక సాధారణ అక్రమం కాదు --- ఇది సంస్థాగత మెడికల్ మాఫియా యొక్క కుట్ర మే 3న జరగాల్సిన నీట్ యూజీ 2026 పరీక్షను పూర్తిగా రద్దు చేయాలన్న నిర్ణయాన్ని వారు స్వాగతిస్తున్నారు . అయితే, ఈ రద్దు ఒక్కటే సమస్యకు పరిష్కారం కాదు. కార్పొరేట్ మెడికల్ కోచింగ్ మాఫియా కుంభకోణంపై సీబీఐ (సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్) దర్యాప్తు చేయాలి. ఈ విషయాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించి, బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు.ఇలాంటి అవకతవకలు మళ్లీ జరగకుండా శాశ్వత నివారణ చర్యలు తీసుకోవాలి. అలాగే, విద్యార్థులపై అదనపు ఆర్థిక భారం పడకుండా ఉండేందుకు, ప్రభుత్వం వారి ప్రయాణ ఖర్చులను భరించి, పరీక్ష రుసుము నుండి మినహాయింపు ఇవ్వాలి అని చెప్పారు

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి :

● జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 13 :**రోగులు, బంధువులతో సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి రేడియాలజీ, ఆప్టమాలజీ, డెంటల్ సేవలను మరింత మెరుగుపర్చాలి జిల్లా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు.బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా ఆసుపత్రి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పనితీరుపై సమగ్రంగా సమీక్షించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ విశ్వాసాన్ని సంపాదించుకుందని తెలిపారు. వైద్యులు, సిబ్బంది అందిస్తున్న సేవలను అభినందించారు. అదే సమయంలో సేవల నాణ్యత మరింత పెంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని సూచించారు. నర్సింగ్ సిబ్బంది సహా అన్ని విభాగాల సిబ్బంది రోగులు, వారి కుటుంబ సభ్యులతో సౌమ్యంగా, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. రోగులతో వ్యవహరించే విధానంపై నర్సులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఆసుపత్రిలో రేడియాలజీ, ఆప్టమాలజీ, డెంటల్ ఓపీ సేవలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. రోగుల రద్దీ అధికంగా ఉన్నప్పటికీ ఫిజియోథెరపీ సేవల నాణ్యతలో ఎలాంటి లోటు రాకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.అదేవిధంగా ఆసుపత్రి పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆసుపత్రి ప్రాంగణాన్ని నిరంతరం శుభ్రంగా ఉంచాలని, రద్దీ నేపథ్యంలో శుభ్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. అవసరమైతే అదనపు పారిశుద్ధ్య సిబ్బందిని నియమించాలని సూచించారు.రోగులకు తాగునీటి సౌకర్యం,మరుగుదొడ్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# గండి కొత్తగూడెం -- నల్లమామిడి గ్రామాలకు రోడ్డు మంజూరు చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిని కలిసిన గ్రామస్తులు





**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం:**పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం గండి కొత్తగూడెం, నల్లమామిడి గ్రామాలకు తక్షణమే రోడ్డు మంజూరు చేయాలని కోరుతూ గ్రామస్తులు మరియు సీపీఎం నాయకులు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రతి సారి అధికారులను కలిసినప్పుడు "ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కావాలి" అనే సమాధానంతో సరిపెడుతున్నారని విమర్శించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు, గ్రామసభలకు వచ్చి సమస్యలను పై అధికారుల వద్దకు మళ్లించడం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని అన్నారు.కూటమి ప్రభుత్వ విజన్ ప్రకారం రాష్ట్రంలోని మారుమూల గ్రామాలు, గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందాల్సి ఉండగా, ఏజెన్సీ ప్రాంతాలను నిర్లక్ష్యం చేసి పట్టణాల అభివృద్ధిపైనే దృష్టి సారించడం బాధాకరమని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాలపై చిన్నచూపు చూపడం తగదని దుయ్యబట్టారు.ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధిపై ప్రభుత్వం తన నిర్లక్ష్య ధోరణిని విడనాడకపోతే, సీపీఎం పార్టీ ప్రజలతో కలిసి ఆందోళనలను మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు తెల్లం తమ్మయ్య, ఉయ్యిక కన్నయ్య, లక్ష్మయ్య, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సీ హెచ్ సీ లలో ఖాళీ గా ఉన్న వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పోస్టులు త్వరలో భర్తీ చేస్తాం

● పోలవరం డీ సీ హెచ్ ఎస్ డా. సాంబశివరావు







**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం మే 13 :**పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం సీ హెచ్ సీ లలో ఖాళీ గా ఉన్న వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పోస్టులు త్వరలో భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పోలవరం జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డీ సీ హెచ్ ఎస్ )డా. సాంబశివరావు తెలిపారు.తెలిపారు. బుధవారం నాడు కూనవరం మండలం కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆయన సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి కి వచ్చే రోగులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందించాలని సూచించారు. అలాగే ప్రసవాల కూడా పెరిగేటట్లు చూడాలని కోరారు. స్పెషలిస్ట్ వైద్యులను అన్ని సీ హెచ్ సీ లలో నియమించేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఆసుపత్రి లో మందుల కొరత లేకుండా చూసుకో వాలని తెలిపారు.ఆసుపత్రి వైద్యాధి కారులు వైద్య సిబ్బంది, ఆసుపత్రి సేవల పై ప్రతీ రోజు ఐ వీ ఆర్ ఎస్ కాల్స్ తో ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నట్లు తెలిపారు. కనుక ప్రతీ ఒక్కరూ భాద్యత తో పనిచేయాలన్నారు. అలాగే సీ హె చ్ సీ లలో దంత వైద్య పోస్టులు కూడా భర్తీ చేస్తామని తెలిపారు. అనంతరం ఆయన ఆసుపత్రి లోని ఫార్మసీ, ల్యాబ్, ఎక్స రే, ప్రసూతి వార్డ్, పరిశీలించారు. రోగుల వార్డు సందర్శించి పలువురు రోగులతో మాట్లాడారు. అనంతరం డీ సీ హెచ్ ఎస్ ను కూనవరం వైద్యాధికారులు వైద్య సిబ్బంది శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమం లలోకూనవరం సూపరింటెండెంట్ డా. కె మహేష్ బాబు, చింతూరు సూపరింటెండెంట్ డా.ఎం వీ కోటి రెడ్డి డా. సి తేజ డా. ప్రజ్వల, హెడ్ నర్స్, బి బుజ్జి, ఎం. దుర్గమ్మ, అనసూర్య, నరసమ్మ ఫార్మసీ ఆఫీసర్ తుష్టి జోగారావు, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి దేవి ప్రసన్న, నగేష్, సుబ్బారావు, ఎన్ ఆర్ సీ కౌన్సిలర్ రమేష్, దిలీప్, సతీష్, జీవన్, అఖిల్, బాపిరాజు, శ్రావని, లక్ష్మి, బాయమ్మ, జానీ, సత్యవాణి, అమరావతి కన్నమ్మ, బాలు, సుమిత్ర, పావని, తదితరులు పాల్గొన్నారు

# కేజీబీవీ ఆశ్రమ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా!

● జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**రాయికల్; మే 13 (ప్రజావాణి):**కేజీబీవీ ఆశ్రమ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.బుధవారం రాయికల్ మండలంలోని ఉప్పుమడుగు గ్రామంలో గల కేజీబీవీ పాఠశాలలో అదనపు డార్మెటరీ, మౌలిక సదుపాయాల నిర్మాణాలకు స్థానిక ఎమ్మెల్యే శ్రీ సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాల అభివృద్ధికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు... అలాగే పాఠశాల అభివృద్ధి పనుల కోసం నాబార్డు నిధుల ద్వారా రూ.38 లక్షలు మంజూరు చేసినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బింగి చిరంజీవి,ఎంపీఓ సుష్మ,గ్రామ సర్పంచ్ కొత్తకొండ రోజా, ఉప సర్పంచ్, అల్లెపు గంగాధర్, ప్రజా ప్రతినిధులు,ఎంఈఓ రాఘవులు,ఏఈ శశిసార్,ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ కాంట్రాక్టర్ రాయభేరాలు...?

- పందిళ్ళపల్లి పెద్ద చెరువు హస్తగతం చేసుకునేందుకు మంతనాలు
- రికవరీ దళారీ లేని దరఖాస్తు బుట్ట దాఖలు అవుతుందా..?
- దళారీ వ్యవస్థ లేదంటారు..? గుట్టుగా అగ్రిమెంట్ చేసుకునేందుకు జోరుగా చర్చలు..?
- కలెక్టర్ గారు కొంచెం.. మత్స్యకారుల వెతలు చూడరా..!
- మన ప్రజావాణి ప్రత్యేక కథనం..3


7 | ప్రజావాణి తెలుగు డైలీ | మే 10, 2026 | జన

బాంచన్ దొర కాళ్ళు మొక్కుతాం..!


9 | ప్రజావాణి తెలుగు డైలీ | మే 11, 2026 | జన

మత్స్యకారులపై కాంట్రాక్టర్ దౌర్జన్యకాండ...!

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి పెద్ద చెరువు మత్స్య సొసైటీ పరిధిలో పందిళ్ళపల్లి బొప్పారం గాంధీ నగర్ కాలనీ అనంతసాగర్ గ్రామానికి చెందిన మత్స్యకారులు రిజిస్టర్ నెంబర్ 48 ప్రకారం నమోదయి కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. గత సంవత్సరం మాజీ అధ్యక్షుడు మత్స్యకారుల వద్ద నుండి సుమారు 360000 వసూలు చేసి అవినీతికి పాల్పడినట్లు జిల్లా రాష్ట్ర స్థాయి అధికారులు ధ్రువీకరించారు. ఆ మేరకు రికవరికి ఆదేశిస్తూ నోటీసులు జారీ చేసినప్పటికీ పెద్దగా పట్టించుకోలేదని జిల్లా స్థాయి అధికారులు అంగీకరిస్తున్నారు. కాగా దళారి (కాంట్రాక్టర్) వ్యవస్థ లేకుండా ఈ ఏడాది ఉచిత చేప పిల్లలను పందిళ్ళపల్లి పెద్ద చెరువుతోపాటు మరో మూడు కుంటల్లో వదులుకొని చేపల వేట కొనసాగించి జీవనోపాధి పొందేందుకు మత్స్యకారులు జనరల్ బాడీ పాలకవర్గం ఆధ్వర్యంలో సమావేశం గత రెండు నెలల క్రితం నిర్వహించి సంఘంలోని 123 మంది సభ్యులకు గాను 90 మంది కాంట్రాక్టు వ్యవస్థ లేకుండా మరియు రికవరీ చేయాలని తీర్మానం చేసి ఆ తీర్మానం జిల్లా కలెక్టర్ మత్స్యశాఖ శాఖ సహాయ సంచాలకులకు అందించారు. ఈ నేపథ్యంలో పందిళ్ళపల్లి మత్స్య సొసైటీ అక్రమాలు తో పాటు మత్స్యకారుల మనోవేదనను మన ప్రజావాణి తెలుగు దినపత్రిక సమగ్ర ఆధారాలతో ఇటీవల వరుస కథనాలు అందించిన సంగతి అధికార యంత్రాంగాలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు మత్స్యకారులకు తెలిసిందే. ఈ కథనాలపై స్పందించిన మత్స్యశాఖ సహాయ సంచాలకులు శివప్రసాద్ అందిన దరఖాస్తు మేరకు చర్యలు తీసుకుంటామంటూ కాంట్రాక్టు వ్యవస్థ మత్స్యకార సంఘాలలో లేదని చట్టరీత్యా చెల్లదని ఉచిత చేప పిల్లలను వదులుకొని చేపల వేట కొనసాగించుకొని జీవనోపాధి పొందాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. కాగా గత మూడు రోజుల నుండి అనధికారికంగా కాంట్రాక్టర్ గా చలామణి అవుతున్న ఓ ముగ్గురు మళ్లీ చేపల చెరువును స్వాధీనం చేసుకోవాలని తీవ్ర ప్రయత్నాలు ముమ్మరం చేసి చర్చలు సంప్రదింపులతో బిజీబిజీగా గడుపుతూ మత్స్యకారులను ప్రసన్నం చేసుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. కొందరిని నయానో భయానో కాసులను వలగా విసిరి కాంట్రాక్టు పొందేందుకు చివరి ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలిసింది. కొందరు సీనియర్ సభ్యులతో ఇతర ప్రైవేటు వ్యక్తులతో జోరుగా చర్చలు జరుపుతూ ఏట్లా అయినా చేపల చెరువును హ స్తగతం చేసుకునేందుకు జోరుగా ప్రయత్నాలు ముమ్మరం చేశారని కొందరు మత్స్యకారులు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు కలెక్టర్ స్పందించి దళారీ వ్యవస్థలేని సంఘాలను ప్రోత్సహించే చర్యలు తీసుకొని మత్స్యకారుల జీవనోపాధి పెంపొందేందుకు చర్యలు తీసుకోవాలని అవినీతి అక్రమాలకు పాల్పడిన మాజీ అధ్యక్షుడు నుండి రికవరీని తక్షణమే చేయాలని పలువురు మత్స్యకారులు కోరుతున్నారు. ఇటీవల చేపలు వేట కొనసాగించిన కాంట్రాక్టర్ 4 గ్రామాలలోని ప్రజలకు చేపలను ఇవ్వకుండా ఇతర రాష్ట్రాలకు తరలించి లబ్ధి పొందినట్లు ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. పందిళ్ళపల్లి పెద్ద చెరువు వద్దకు వెళితే కనీసం పట్టించుకోలేదని కొందరు ప్రజలు వాపోతున్నారు.

చెరువు మాదే...కుంటలు మావే..!

ఇచ్చినంత తీసుకో.. సంతకం చెయ్.. అధికారులు దళారీ వ్యవస్థ వద్దంటారు..? తీవ్ర చర్చలు జరుపుతారు.. ఇంతకీ జిల్లా స్థాయి అధికారులు పట్టించుకుంటారా వదిలేస్తారా..! మరో సమావేశం నిర్వహించి కాంట్రాక్టు పొందేందుకు కుయుక్తులు ఫలిస్తాయా..?

రేపటి కథనం..4లో వేచి చూడండి..!

# పశువుల యజమానులకు పోలీసుల హెచ్చరిక

- రాత్రివేళ రోడ్లపై వదిలితే కఠిన చర్యలు
- వెల్గటూర్ సబ్ ఇన్స్పెక్టర్ పులిచర్ల ఉదయ్ కుమార్



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, వెల్గటూర్ మే 13 (ప్రజావాణి):**ఇటీవలి కాలంలో రాత్రి సమయాల్లో యజమానులు లేకుండా రోడ్లపై సంచరిస్తున్న ఆవులు, ఎద్దులు, బర్రెల వల్ల రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని జగిత్యాల జిల్లా వెల్గటూర్ సబ్ ఇన్స్పెక్టర్ పులిచర్ల ఉదయ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను అరికట్టేందుకు పశువుల యజమానులు తక్షణమే అప్రమత్తం కావాలని ఆయన సూచించారు. యజమానులు తమ పశువులను రాత్రి వేళల్లో తప్పనిసరిగా ఇళ్ల వద్ద లేదా భద్రమైన ప్రదేశాల్లో మాత్రమే కట్టివేయాలని. ఎట్టి పరిస్థితుల్లో రాత్రి సమయంలో పశువులను రోడ్లపైకి గానీ, బహిరంగ ప్రదేశాలకు గానీ వదలకూడదని. యజమానులు లేకుండా రోడ్లపై తిరుగుతున్న పశువులను "స్ట్రే అనిమల్స్" (విచ్చలవిడి జంతువులు) గా గుర్తిస్తామని. అటువంటి వాటిని గ్రామ పంచాయతీ అధికారుల సహకారంతో ప్రభుత్వ అధీనంలోకి తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా పశువులను వదిలివేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని. ప్రజలు పోలీసు శాఖకు సహకరించి, పశువులను సంరక్షించుకోవాలని. ఉమ్మడి వెల్గటూర్ ఎస్ఐ ఉదయ్ కుమార్ కోరారు. అంతేకాకుండా, గ్రామంలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా లేదా అసాధారణ సంఘటనలు జరిగినా వెంటనే వెల్గటూర్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఇందిరమ్మ ఇళ్లు నూతన గృహ ప్రవేశానికి హాజరైన

● ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తో కలిసి పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్





**జమ్మికుంట మే 13 (ప్రజావాణి):** జమ్మికుంట పట్టణ పరిధిలోని 12వ వార్డులో హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డితో కలిసి ఇందిరమ్మ ఇళ్లు నూతన గృహ ప్రవేశానికి హాజరై మంద సమ్మయ్య దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ఈ కార్యక్రమంలో బండ శ్రీనివాస్ బూరుగుపల్లి రాము శివ తదితరులు పాల్గొన్నారు

# తుమ్మగూడెం బిఆర్ఎస్ నాయకుడు పై సస్పెండ్ వేటు...!!

- పార్టీని బలహీనపరిచే కార్యక్రమాలే కారణం..!!
- పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించిన ప్రతి వారిపై ఇవే చర్యలు ఉంటాయి భవిష్యత్తులో..!!



**ప్రజావాణి ,మోతె, మే 13:**మండల పరిధిలోని తుమ్మగూడెం గ్రామపంచాయతీలో బిఆర్ఎస్ పార్టీలో ఉంటూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన విరండి పాపా చారి అనే గ్రామ నాయకుడు పై సస్పెండ్ వేటు పడింది. పార్టీ సిద్ధాంతాలకు పార్టీ విధి విధానాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాడని భారతీయ రాష్ట్ర సమితి గ్రామ శాఖ కార్యవర్గం గ్రామ శాఖ అధ్యక్షులు కుక్క బిక్షం గౌడ్. బుధవారం తుమ్మగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కు, మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్ కు ఇతనిపై ఫిర్యాదు చేసి అధిష్టాన అభీష్టం మేరకు పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించినందుకే వీరండీ పాపచారి అనే ఇతనిని శాశ్వతంగా పార్టీ సభ్యత్వము నుండి రద్దుచేసి, పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లుగా తుమ్మగూడెం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కార్యవర్గం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యవర్గ సభ్యులు గ్రామ శాఖ అధ్యక్షులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజీ కేంద్ర ప్రభుత్వ అసమర్థత బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ ధ్వజం



**ప్రజావాణి శాయంపేట :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న నీట్ పరీక్షా పత్రం లీకేజీ వ్యవహారంపై బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకత్వం నిప్పులు చెరిగింది. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిందని వారు ఆరోపించారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పిలుపు మేరకు శాయంపేట మండలంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ పాల్గొని, కేంద్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కొమ్ముల శివ మాట్లాడుతూ, పగలు రాత్రి కష్టపడి చదివిన సుమారు 23 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వంచెలగాట మాడుతోందని మండిపడ్డారు. దేశంలోనే ప్రతిష్టాత్మకమైన జాతీయ అర్హత పరీక్షను కూడా పకడ్బందీగా నిర్వహించలేని స్థితిలో కేంద్రం ఉందని,ఏకంగా పరీక్షనే రద్దు చేయాల్సిన దుస్థితి రావడం ప్రభుత్వానికి సిగ్గుచేటని విమర్శించారు. పరీక్షకు ముందు రోజే వందకు పైగా ప్రశ్నలు లీక్ అయ్యాయంటే, విద్యా వ్యవస్థలో లోపాలు ఎంత దారుణంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 2024లో జరిగిన నీట్ లీకేజీ ఉదంతం నుండి కేంద్రం ఎలాంటి గుణపాఠం నేర్చుకోలేదని, ఆ నిర్లక్ష్య వైఖరి వల్లే నేడు మళ్ళీ ఇలాంటి ఘటన పునరావృతమైందని శివ గుర్తు చేశారు. వరుసగా వెలుగుచూస్తున్న ఈ అసమర్థత విద్యార్థులకు శాపంగా మారిందని, కేంద్ర సర్కారు తీరు వల్ల అటు విద్యార్థులు, ఇటు తల్లిదండ్రులు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని ధ్వజమెత్తారు. వ్యవస్థను ప్రక్షాళన చేయడంలో విఫలమైన ఎన్డీయే ప్రభుత్వం ఈ బాధ్యతను స్వీకరించాలని డిమాండ్ చేశారు.ప్రశ్నాపత్రం లీకేజీ వెనుక ఎంతటి పెద్దవారు ఉన్నా సరే, వారిని వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలని కొమ్ముల శివ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ అంశంపై ఉన్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించి, వాస్తవాలను దేశ ప్రజల ముందు ఉంచాలని కోరారు. అలాగే, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సాధ్యమైనంత త్వరగా అత్యంత పకడ్బందీగా మళ్లీ నీట్ పరీక్షను నిర్వహించాలని, ఈ వైఫల్యానికి గాను కేంద్రం దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువజన సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ ఆరికిల్ల ప్రసాద్, మండల నాయకులు రంగు మహేందర్, కుతాటి రమేష్, బీఆర్ఎస్వీ జిల్లా నాయకులు అరికెల్ల వెంకట్ తదితరులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు

## ప్రశాంతంగా ముగిసిన పాలీసెట్-2026



**మన ప్రజావాణి మే 13 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలలలో మూడు సంవత్సరాల ఇంజనీరింగ్ డిప్లమా కోర్సులతో పాటు వ్యవసాయ, వెటర్నరీ డిప్లమా కోర్సులలో ప్రవేశాల కోసం నిర్వహించనున్న పాలీసెట్-2026 పరీక్షకు ప్రశాంతంగా ముగిసిందని సంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ పి. జానకి దేవి తెలిపారు. 13వ తేదీ బుధవారం ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు పరీక్ష నిర్వహించామని పేర్కొన్నారు. సంగారెడ్డి పట్టణం మరియు జోగిపేట్‌లో ఏర్పాటు చేసిన మొత్తం 6 పరీక్ష కేంద్రాలలో 2,068 మంది విద్యార్థులు. హాజరవ్వాల్సింది ఉండగా విద్యార్థులు 1897. హాజరయ్యారు. 171. మంది ఆబ్సెంట్

## కాంగ్రెస్ లోకి ఎన్ ఎన్ ఆర్

**ఆమనగల్లు మే 12** ఆమనగల్లు మండలం పరిధిలో ని ఆకుతోట పల్లి గ్రామ సర్పంచ్ న్యాలపట్ల నరేందర్ రెడ్డి బుధవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారు.రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన ఆయన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సమక్షంలో సుమారు 400 మంది అనుచరులతో కలిసి పార్టీలో చేరనున్నారు.గ్రామ అభివృద్ధి కోసమే ఈ నిర్ణయం తీసుకున్నానని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలి

**ఆమనగల్లు మే 12** మాజీ మంత్రి హరీష్ రావుపై కల్వకుంట్ల కవిత చేసిన అనుచిత వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు.రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని నిరంతరం ప్రజల కోసం పనిచేసే నాయకుడిపై అసత్య ఆరోపణలు చేయడం తగదని బిఆర్ఎస్ నేతలు తదితరులు మండిపడ్డారు. రాజకీయ భేదాలు ఉన్నప్పటికీ పరస్పర గౌరవం పాటించడం ప్రతి నాయకుడి బాధ్యత అని సూచించారు.ప్రజా సమస్యలపై చర్చించాల్సిన సమయంలో వ్యక్తిగత విమర్శలకు దిగడం ప్రజలు గమనిస్తున్నారని ఇలాంటి వ్యాఖ్యలు రాజకీయ సంస్కృతిని దిగజార్చే ప్రయత్నమని నాయకులు మండిపడ్డారు.ఈ సమావేశంలో బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ లు బోస్ వెంకటయ్య యాదవ్,విజయ్ కుమార్ రెడ్డి,లింగం గౌడ్,కెంచ రమేష్,నాయకులు మహేష్ నేత,బాలు నాయక్,భీమా, రమేష్,హేమలాల్,చత్రు,లు పాల్గొన్నారు.

## కేర్ హాస్పిటల్స్ లో అరుదైన శ్వాసనాళ చికిత్స

**హైదరాబాద్, మే 13 :** వెన్నెముక శస్త్రచికిత్స తర్వాత నెలల తరబడి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతూ, సరిగా మాట్లాడలేని 60 ఏళ్ల రోగికి కేర్ హాస్పిటల్స్ హైటెక్ సిటీలో వైద్యులు అత్యాధునిక శ్వాసనాళ చికిత్స నిర్వహించి మళ్లీ సాధారణ శ్వాస, మాట్లాడే సామర్థ్యాన్ని కల్పించినట్లు హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ క్లినికల్, ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ సతీష్ సి రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# టామ్ కామ్ ద్వారా విదేశాల్లో యువతకు ఉపాధి

- సింగరేణి సహకారంతో మందమర్రిలో జర్మనీ జాబ్ ట్రైనింగ్ క్యాంప్
- జూన్ 10 నుండి ప్రత్యేక శిక్షణ తరగతులు.
- మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి





**మందమర్రి, (మన ప్రజావాణి) మే 13:** నైపుణ్యాభివృద్ధి, భాషా శిక్షణ మరియు వృత్తిపరమైన శిక్షణ ద్వారా స్థానిక యువతకు ప్రపంచ స్థాయి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు.బుధవారం మంచిర్యాల జిల్లా మందమర్రిలోని స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌లో సింగరేణి సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన "జర్మనీ జాబ్ ట్రైనింగ్ క్యాంప్" లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్మనీలో ఉద్యోగ అవకాశాల కోసం ఎంపికైన అభ్యర్థులకు జూన్ 10, 2026 నుండి ప్రత్యేక శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని వారు అన్నారు. విదేశీ ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యం పెంపొందించేందుకు టామ్కామ్ వద్ద తగిన మౌలిక వసతులు, నిపుణులైన శిక్షకులు మరియు అవసరమైన బడ్జెట్ అందుబాటులో ఉన్నాయని మంత్రి స్పష్టం చేశారు.ఈ శిక్షణా కార్యక్రమాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడంలో, యువతను ప్రోత్సహించడంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ చూపిస్తున్న చొరవను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా యంత్రాంగం అందిస్తున్న సహకారం వల్ల మరింత మంది యువతకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి అండగా నిలిచిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ యాజమాన్యానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యేకించి సింగరేణి సి.ఎం.డి బుద్ధ ప్రకాష్ జ్యోతి, మందమర్రి ఏరియా జి.ఎం ఎన్. రాధాకృష్ణ కి మంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు తెలంగాణ యువత అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ఉద్దేశమని, ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని మంత్రి వివేక్ వెంకటస్వామి కోరారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ, ఎం.ఆర్.ఓ సతీష్ కుమార్, డీజీఎం పర్సనల్ అశోక్, జిఎం వి టి సి మేనేజర్ శ్రీధర్,టామ్ కామ్ మేనేజర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యం సత్వరమే కొనుగోలు చేయాలి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలి
- సజావుగా ధాన్యం కొనుగోలు జరిగేలా పటిష్ట కార్యాచరణ రూపొందించాలి
- ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేయాలి
- పాలేరు గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం జిల్లా :** కొనుగోలు కేంద్రానికి వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.

పాలేరు గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి లతో కలిసి కొనుగోలు ప్రక్రియ, కేంద్రాల్లో రైతులకు అందిస్తోన్న మౌళిక వసతులను కలెక్టర్ పరిశీలించి, పలు సూచనలు చేశారు. టోకెన్ విధానం అమలులో ఉందా అనే అంశాన్ని పర్యవేక్షిస్తూ, నియమ నిబంధనలు పక్కాగా పాటించాలని, టోకెన్ విధానాన్ని ఖచ్చితంగా అమలు చేస్తున్నారా, గోనె సంచులు సరిపడా అందుబాటులో ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కట్టుదిట్టంగా నిర్వహించాలని, ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల వివరాలు, వారు తీసుకువచ్చిన వడ్ల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, వడ్ల తేమశాతం ఎప్పటి కప్పుడు రికార్డ్ చేసి కొనుగోలు చేయాలని అన్నారు.మద్దతు ధరపై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని సూచించారు.

రైతుల ధాన్యాన్ని సమయానికి తూకం వేసి సంబంధిత మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులను ఎక్కువ సేపు వేచి ఉండే పరిస్థితులు రాకుండా కాంటాలు వేగంగా పూర్తి చేయాలని తెలిపారు.

కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వచ్చే ధాన్యం అంచనా ప్రకారం అవసరమైన వెయింగ్, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్, టార్పాలిన్, గన్ని సంచులు మొదలైన మౌళిక వసతుల ఏర్పాటు పకడ్బందీగా ఉండాలని అన్నారు. త్రాగు నీరు, వేసవి కాలం దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్ లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా పటిష్ట రవాణా వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ పర్యటనలో వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ ఇన్చార్జ్ మేనేజర్ సునీల్ రెడ్డి, డిఆర్డీవో శ్రీరాం, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, కూసుమంచి తహసీల్దారు సైదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న నిల్వకు అధిక సామర్థ్యం గల గోదాలను సిద్ధం చేయండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- కొనుగోలు కేంద్రాల నుంచి ముమ్మరంగా మొక్కజొన్న తరలింపు చేపట్టాలి
- తగినంత హమాలీలను ఏర్పాటు చేసి నిల్వ ప్రక్రియ వేగవంతం చేయాలి
- ఇతర జిల్లాల గోదాంలలో మొక్కజొన్న నిల్వ ఏర్పాట్లపై ప్రత్యేక పర్యవేక్షణ చర్యలు
- ఖమ్మం త్రీ టౌన్ లోని వ్యవసాయ మార్కెట్ నందు మొక్కజొన్న పంట రవాణా నిల్వల ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, మే 13 :** జిల్లాలో ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన మొక్కజొన్న నిల్వ కోసం ప్రస్తుతం అందుబాటులో ఉన్న గోదాములకు అదనంగా సామర్థ్యం గల గోదాంలను సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ ఖమ్మం త్రీ టౌన్ లోని వ్యవసాయ మార్కెట్ నందు మొక్కజొన్న నిల్వల ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగొలు కేంద్రాల నుండి కొనుగొలు చేసిన మొక్కజొన్న గోదాములకు తరలింపు రవాణా ను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి పరిశీలించారు. మిర్చి, పత్తి మార్కెట్ లలో మొక్కజొన్న నిల్వ సామర్థ్యం, అందుబాటులో ఉన్న సదుపాయాలకు అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల నుంచి గోదాంకు ముమ్మరంగా తరలింపు చేపట్టాలని తెలిపారు. నిల్వ ప్రక్రియలో ఎలాంటి అంతరాయం కలగకుండా తగినంత హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మొక్కజొన్న కొనుగోలు, రవాణా, నిల్వ ప్రక్రియలను సమన్వయంతో నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. గోదాముల వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పించి నిల్వ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.హమాలీల సంఖ్యను పెంచి లారీల అన్‌లోడింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. లారీలు వచ్చిన వెంటనే మొక్కజొన్న దించుకునేలా సమన్వయంతో పని చేయాలని సూచించారు.జిల్లాలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ స్టోరేజ్ గోదాములను గుర్తించి పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు.నిల్వ సామర్థ్యాన్ని పెంచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని,మొక్కజొన్న నిల్వ, రవాణా ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, వైస్ చైర్మన్ తల్లాడ రమేష్, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీం, సంబంధిత శాఖల అధికారులు, మార్కెట్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రమశక్తి పురస్కార గ్రహీత కొత్త సీతారాములును సత్కరించిన మున్నూరుకాపు ప్రముఖులు





**ఖమ్మం జిల్లా :** రాష్ట్ర జనాభాలో అత్యధిక జనాభా కలిగిన తమకు సముచిత న్యాయం చేయాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉప ధ్యక్షులు ఆకుల గాంధీ, ప్రముఖులు మేకల భిక్షవ య్య,కేదాసు నర్సయ్య,కలిశెట్టి విజయ్ కుమార్,గట్టు మోహన్ రావు తదితరులు డిమాండ్ చేశారు.మున్నూరుకాపులం సుమారు 40 లక్షల మంది ఉంటే కులగణన సందర్భంగా కేవలం 13 లక్షలు అని మాత్రమే చూపించడం తీవ్ర విచారకర మన్నారు. ఐఎన్టీయుసీ రాష్ట్ర నాయకులు, శ్రమశక్తి పురస్కార గ్రహీత కొత్త సీతారా ములును మున్నూరుకాపు ప్రముఖులు ఘనంగా సత్కరించారు.ఖమ్మం బురహాన్ పురంలోని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ నివాసంలో మంగళవారం రాత్రి జరిగిన ఈ సన్మాన కార్యక్రమానికి నగరంలోని పలువురు ప్రముఖులు హాజరయ్యారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ,మంత్రిమండలిలో మున్నూ రుకాపు నాయకుడికి స్థానం కల్పించకపోవడం బాధాకరవ న్నారు.మున్నూరుకాపు ఎమ్మెల్యేను మంత్రివర్గంలోకి వెంటనే తీసుకోవాలని,రాష్ట్ర స్థాయిలో నియమించే నామినేటెడ్ పదవుల్లో ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకులకు ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గాంధీ,భి క్షమయ్య, నర్సయ్య,విజయ్ కుమార్ తదితర ప్రముఖులు కోరారు. సీతారాములు తదితరులు శాలువాలతో సత్కరించి జ్ఞాపికను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు ఆకుతోట రాజశేఖర్,ముత్యం కొండల్ రావు,గుండపనేని నర్సింహారావు,గుండ్లపల్లి శేషగిరిరావు,ప్రతాపనేని నాగయ్య, ముత్యాల గోవర్ధన్,గొట్టం శ్రీనివాసరావు,అన్నం వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ లక్ష్మీనారాయణ,మేకల నాగేందర్, పగడాల మోహన్ రావు,దాసరి మధు,గుండపనేని రాజా,కూరాకుల మోహన్ రావు,ద్రాక్షపల్లి రాంచందర్, లింగాల పద్మారావు,గొగం సురేష్,రామిశెట్టి తిరుపతి రావు,పద్మం వెంకటేశ్వర్లు,ముత్యం కొండలరావు,వాసంశెట్టి రామారావు,గడియాల మధు,కోరం ఉప్పు లయ్య,ఆకుల వెంకటేశ్వర్లు, కల్లూరి సోమయ్య,కమటం అప్పారావు,ఆకుల సురేష్,నామాల అశోక్,వనం శ్రీనివాసరావు, ఉపేందర్ రావు (టీచర్),విష్ణు (పద్మా ఫ్లెక్సీ),బొమ్మిశెట్టి ఉపే దర్,పెద్దినేని శరత్,బొమ్మిశెట్టి శ్రీనివాసరావు తదితరులు హాజరై సీతారాములుకు సన్మానం చేసి



# ఫేక్ న్యూస్‌పై నిప్పులు చెరిగిన ప్రీతి జింటా

ఐపీఎల్ 2026 సీజన్ క్లైమాక్స్‌కు చేరువవుతున్న వేళ మైదానంలో ఆట కంటే బయట జరుగుతున్న ప్రచారమే ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా పంజాబ్ కింగ్స్ జట్టులో విభేదాలు ఉన్నాయని, ప్లేయర్ల మధ్య సమన్వయం లోపించిందంటూ వస్తున్న వార్తలపై ఆ జట్టు సహ యజమాని, బాలీవుడ్ నటి ప్రీతి జింటా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియాలో తన జట్టు పరువు తీసేలా అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదని ఆమె గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఈ ఏడాది ఐపీఎల్ టోర్నీని పంజాబ్ కింగ్స్ అద్భుతంగా ప్రారంభించింది. వరుస విజయాలతో పాయింట్ల పట్టికలో టాప్‌లో నిలిచిన ఈ జట్టు, గత నాలుగు మ్యాచ్‌ల్లో వరుస ఓటములను చవిచూసింది. దీంతో ఒక్కసారిగా సమీకరణాలు మారిపోయాయి. ఇప్పటివరకు ఆడిన 11 మ్యాచ్‌ల్లో 6 విజయాలతో నాలుగో స్థానంలో ఉన్నప్పటికీ, తదుపరి మ్యాచ్‌లు ఆ జట్టుకు చావో రేవో లాంటివి. ఈ క్లిష్ట సమయంలో జట్టులో క్రమశిక్షణ లేదని, వ్యూహాలు ఫలించడం లేదని సోషల్ మీడియాలో విమర్శలు మొదలయ్యాయి.తన జట్టుపై వస్తున్న ట్రోల్స్, రూమర్లపై ప్రీతి జింటా సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "గేమ్ గురించి చర్చలు చేయడం, విమర్శించడం సహజమే. కానీ ఉద్దేశపూర్వకంగా మా ఆటగాళ్ల పరువుకు భంగం కలిగించేలా కథనాలు సృష్టించడం కరెక్ట్ కాదు. బాధ్యతాయుతమైన మీడియా సంస్థలు నిరాధారమైన వార్తలను వ్యాప్తి చేయవద్దని కోరుతున్నాను" అంటూ ఆమె అసహనం వ్యక్తం చేశారు. కేవలం పాపులారిటీ కోసం జట్టు ప్రతిష్టను దెబ్బతీయడం సరికాదని ఆమె హితవు పలికారు. కేవలం ప్రీతి జింటా మాత్రమే కాకుండా, పంజాబ్ కింగ్స్ మేనేజ్మెంట్ కూడా ఈ విషయంపై ఘాటుగా స్పందించింది. సరదా సంభాషణలు, అభిప్రాయాలను తాము గౌరవిస్తామని, కానీ చౌకబారు పబ్లిసిటీ కోసం అబద్ధాలు చెబితే ఊరుకోమని స్పష్టం చేసింది. ఆటగాళ్ల మధ్య గొడవలు ఉన్నాయంటూ జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని ఫ్రాంచైజీ తేల్చి చెప్పింది. అన్ని వివాదాలను పక్కన పెట్టి ఇప్పుడు పంజాబ్ జట్టు ధర్మశాల వేదికగా గురువారం ముంబై ఇండియన్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ పంజాబ్ కింగ్స్‌కు అత్యంత కీలకం. ఇందులో గెలిస్తేనే ప్లే ఆఫ్స్ ఆశలు సజీవంగా ఉంటాయి. ఒకవేళ ఓడిపోతే మాత్రం టోర్నీ నుంచి నిష్క్రమించే ప్రమాదం ఉంది. మరి ఈ ఒత్తిడిని తట్టుకుని పంజాబ్ ప్లేయర్లు ఎలా రాణిస్తారో చూడాలి.

# సన్ రైజర్స్ బ్యాటింగ్ వైఫల్యం



ఐపీఎల్ 2026 సీజన్ లో మాజీ చాంపియన్ సన్ రైజర్స్ హైదరాబాద్ ఘోర పరాజయం పాలైంది. మంగళవారం గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచ్ లో 82 పరుగులతో ఓడిపోయింది. అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 168 పరుగులు చేసింది. ఓపెనర్ సాయి సుదర్శన్ సూపర్బ్ ఫిఫ్టీ (44 బంతుల్లో 61, 5 ఫోర్లు, 2 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో ప్రఫుల్ హింగే, షకీబ్ హుస్సేన్ లకు తలో రెండు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేజింగ్ లో సన్ బ్యాటర్లు ఘోరంగా విఫలమయ్యారు. కేవలం 14.5 ఓవర్లలో 86 పరుగులకు ఆలౌటయ్యారు. పాట్ కమిన్స్ కెప్టెన్ ఇన్నింగ్స్ (19) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో కగిసో రబాడ, జేసన్ హోల్డర్ కు తలో మూడు వికెట్లు దక్కాయి. ఈ విజయంతో ఎనిమిదో విజయంతో గుజరాత్ టాప్ ప్లేస్ ను దక్కించుకుంది. ఇక బుధవారం జరిగే మ్యాచ్ లో కోల్ కతా నైట్ రైడర్స్ తో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తలపడనుంది. స్లో వికెట్ పై ఓ మాదిరి టార్గెట్ తో బరిలోకి దిగిన సన్ రైజర్స్ కు శుభారంభం దక్కలేదు. తొలి ఓవర్ వేసిన మహ్మద్ సిరాజ్ వణికించాడు. అతని బౌలింగ్ లో ఆడేందుకు తంటాలు పడిన ఓపెనర్ ట్రావిస్ హెడ్, ఆఖరికి నాలుగో బంతికి డకౌటయ్యాడు. ఆ తర్వాత ఆ ఓవర్ ను మెయిడిన్ చేసిన సిరాజ్.. శుభారంభం అందించాడు. అయితే రెండో ఓవర్ వేసిన రబాడ, సన్ కు పెద్ద షాకిచ్చాడు. సూపర్ ఫామ్ లో ఉన్న అభిషేక్ శర్మ (6)ను క్లీన్ బౌల్డ్ చేశాడు. నిజానికి కాస్త రూమ్ తీసుకుని ఆడదామని అభిషేక్ ట్రై చేయగా, అతడిని ఫాలో చేస్తూ, వేసిన బంతి, అభిషేక్ బ్యాట్ ను తాకి, నేరుగా వికెట్లను గిరాటేసింది. ఆ తర్వాత వరుస ఓవర్లలో ఇషాన్ కిషన్ (11), స్మరణ్ రవిచంద్రన్ (9) ను ఔట్ చేసి పెద్ద షాకిచ్చాడు. దీంతో ఇక్కడే ఫలితం దాదాపుగా తేలిపోయింది. ఇక పవర్ ప్లేలో కేవలం 34 పరుగులే చేసిన సన్.. టార్గెట్ ఛేదిస్తున్నట్లు ఎప్పుడూ అనిపించలేదు. క్రీజులో డేంజరస్ గా గడిపి, కొన్ని బౌండరీలు కొట్టిన సలీల్ ఆరోరా (16)ను తన తొలి ఓవర్లోనే ప్రసిధ్ కృష్ణ ఔట్ చేశాడు. ఇక తర్వాతి ఓవర్లోనే ఆదుకుంటాడనుకున్న హెన్రిచ్ క్లాసెన్ (14)ను హోల్డర్ పెవిలియన్ కు పంపడంతో సన్ కథ దాదాపుగా ముగిసి పోయింది. బ్యాటింగ్ ఆర్డర్లో చాలా వెనుకగా వచ్చిన తెలుగు కుర్రాడు నితీశ్ రెడ్డి (2) కూడా విఫలమయ్యాడు. ఆఖర్లో కమిన్స్ రెండు సిక్సర్లు, ఒక ఫోర్ బాదడంతో స్కోరు ఆ మాత్రమైన వచ్చింది. తను వెనుదిరిగాక ఆరెంజ్ ఆర్మీ పరాజయం ఖాయమైపోయింది. 3 వికెట్లు తీసిన రబాడకు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. ఇక 16 పాయింట్లు సాధించిన గుజరాత్ దాదాపుగా ప్లే ఆఫ్ బెర్త్ దక్కించుకున్నట్లేనని తెలుస్తోంది.

# అగ్రస్థానానికి చేరుకున్న రబడ



ఐపీఎల్ 2026 సీజన్‌లో సౌతాఫ్రికా స్పీడ్‌స్టర్ కగిసో రబడ తన ప్రతాపాన్ని కొనసాగిస్తున్నాడు. అహ్మదాబాద్ వేదికగా మంగళవారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో రబడ నిప్పులు చెరిగే బౌలింగ్‌తో ప్రత్యర్థి టాప్ ఆర్డర్‌ను కుప్పకూల్చాడు. ఈ మ్యాచ్‌లో తన కోటా 4 ఓవర్లలో కేవలం 28 పరుగులు మాత్రమే ఇచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా కొత్త బంతితో రబడ వేసిన స్పెల్ ఈ సీజన్‌లోనే అత్యంత ప్రమాదకరమైనదిగా నిలిచింది. పవర్‌ప్లేలోనే అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, స్మరణ్ రవిచంద్రన్ వంటి కీలక బ్యాటర్లను పెవిలియన్ పంపి హైదరాబాద్ టీమ్‌ను కోలుకోలేని దెబ్బ తీశాడు. ఈ అదిరిపోయే ప్రదర్శనతో రబడ ఐపీఎల్ చరిత్రలో ఒక అరుదైన మైలురాయిని చేరుకున్నాడు. ఈ సీజన్ పవర్‌ప్లే ఓవర్లలో రబడ ఇప్పటివరకు మొత్తం 16 వికెట్లు సాధించాడు. తద్వారా ఒకే ఐపీఎల్ సీజన్ పవర్‌ప్లేలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో మిచెల్ జాన్సన్ (2013), ట్రెంట్ బౌల్ట్ (2020) రికార్డులను సమం చేశాడు. ప్రస్తుతం రబడ కంటే ముందు కేవలం మహమ్మద్ షమీ మాత్రమే ఉన్నాడు. షమీ 2023 సీజన్‌లో పవర్‌ప్లేలో 17 వికెట్లు పడగొట్టి టాప్‌లో ఉన్నాడు. రబడ ప్రస్తుత ఫామ్ చూస్తుంటే ఈ రికార్డును బ్రేక్ చేయడం పెద్ద కష్టమేమీ కాదనిపిస్తోంది. ప్రస్తుత 2026 సీజన్ పవర్‌ప్లే వికెట్ల చార్ట్‌లో కూడా రబడ అందరికంటే చాలా ముందున్నాడు. రబడ 16 వికెట్లతో అగ్రస్థానంలో ఉండగా, భువనేశ్వర్ కుమార్ 12 వికెట్లతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. జోఫ్రా ఆర్చర్, మహమ్మద్ సిరాజ్ చెరో 9 వికెట్లతో తర్వాత స్థానాల్లో ఉన్నారు. రబడ ఎకానమీ కొంచెం ఎక్కువగా ఉన్నప్పటికీ, వికెట్లు తీయడంలో మాత్రం తనదైన మార్క్ చూపిస్తున్నాడు. వికెట్లు తీయడం వల్ల ప్రత్యర్థి టీమ్ రన్ రేట్‌ను కంట్రోల్ చేయడంలో రబడ సక్సెస్ అవుతున్నాడు. ఈ మ్యాచ్‌లో రబడ దెబ్బకు సన్‌రైజర్స్ బ్యాటర్లు క్రీజులో నిలదొక్కుకోవడానికి చాలా ఇబ్బంది పడ్డారు. పవర్‌ప్లే ముగిసేసరికి హైదరాబాద్ స్కోరు కేవలం 34/4 మాత్రమే. ఈ సీజన్‌లో సన్‌రైజర్స్‌కు ఇది రెండో అత్యల్ప పవర్‌ప్లే స్కోరు కావడం గమనార్హం. అలాగే పవర్‌ప్లేలోనే 4 వికెట్లు కోల్పోవడం హైదరాబాద్ టీమ్‌కు ఈ సీజన్‌లో ఇదే మొదటిసారి. అంతకుముందు గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లు సాయి సుదర్శన్, వాషింగ్టన్ సుందర్ హాఫ్ సెంచరీలతో రాణించి తమ జట్టుకు 168 పరుగుల గౌరవప్రదమైన స్కోరు అందించారు. ఆ తర్వాత టార్గెట్ ఛేజింగ్‌లో సన్‌రైజర్స్ సెటిల్ అవ్వకుండా రబడ ఆరంభం నుండే ఒత్తిడి పెంచాడు. ముందుగా అభిషేక్ శర్మను ఎక్స్‌ట్రా పేస్ ఇంకా బౌన్స్‌తో అవుట్ చేసిన రబడ, ఆ వెంటనే ఇషాన్ కిషన్‌ను తన ట్రాప్‌లో పడేసాడు. తన స్పెల్ మధ్యలో స్మరణ్ రవిచంద్రన్‌ను కూడా అవుట్ చేసి హైదరాబాద్ అగ్రెసివ్ బ్యాటింగ్ లైనప్‌ను కకావికలం చేసాడు. ఈ సీజన్ అంతటా రబడ తన రా పేస్, అక్యురేట్ లెంగ్త్ తో బ్యాటర్లను భయపెడుతున్నాడు. పిచ్ ఎలాంటిదైనా సరే తన బౌలింగ్‌తో వికెట్లు రాబట్టడం రబడకు వెన్నతో పెట్టిన విద్య. గుజరాత్ టైటాన్స్ దగ్గర ఐపీఎల్‌లోనే అత్యంత పవర్‌ఫుల్ పేస్ అటాక్ ఎందుకు ఉందో రబడ మరోసారి నిరూపించాడు.



# ప్యాట్ కమిన్స్‌పై బీసీసీఐ వేటు..

ఐపీఎల్ 2026లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఘోర ఓటమి చవిచూసిన సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అహ్మదాబాద్‌లో జరిగిన ఈ పోరులో జట్టు ప్రదర్శనపై విమర్శలు వస్తుండగానే, కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌పై బీసీసీఐ భారీ జరిమానా విధించింది. స్లో ఓవర్ రేట్ కారణంగా కమిన్స్ ఈ శిక్షకు గురయ్యారు. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత సమయంలో ఓవర్లను పూర్తి చేయలేకపోయింది. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 ప్రకారం.. స్లో ఓవర్ రేట్ తప్పిదానికి పాల్పడినందుకు కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌కు రూ.12 లక్షల జరిమానా విధిస్తున్నట్లు బీసీసీఐ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ సీజన్‌లో హైదరాబాద్ జట్టుకు ఇది మొదటి తప్పిదం కావడంతో కేవలం జరిమానాతో సరిపెట్టారు. ఐపీఎల్ నిబంధనల ప్రకారం, ఒక కెప్టెన్ పదే పదే ఈ తప్పిదాన్ని పునరావృతం చేస్తే కఠిన చర్యలు ఉంటాయి. జరిమానా మొత్తం రూ.25 లక్షలు దాటితే కెప్టెన్‌కు ఒక డీమెరిట్ పాయింట్ ఇస్తారు. అయితే 2025 సీజన్ నుంచి వచ్చిన మార్పుల ప్రకారం.. ఓవర్ రేట్ తప్పిదాల వల్ల నేరుగా నిషేధం విధించరు. ఒకవేళ ఒక సీజన్‌లో 5 డీమెరిట్ పాయింట్లు వస్తేనే సదరు కెప్టెన్ లేదా ఆటగాడిపై ఒక మ్యాచ్ నిషేధం పడే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం కమిన్స్ కేవలం ఒకసారే ఈ తప్పిదం చేశారు కాబట్టి ఆయన ఆడేందుకు ఎలాంటి అడ్డంకులు లేవు.కావ్య మారన్ నేతృత్వంలోని సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్రస్తుతం 12 మ్యాచ్‌లలో 14 పాయింట్లతో పాయింట్ల పట్టికలో మూడవ స్థానంలో ఉంది. గుజరాత్ చేతిలో 82 పరుగుల తేడాతో ఓడిపోవడం జట్టు నెట్ రన్ రేట్‌పై ప్రభావం చూపింది. ప్లేఆఫ్స్ రేసులో ఉన్న సన్‌రైజర్స్‌కు ఇప్పుడు కెప్టెన్‌పై జరిమానా పడటం మానసికంగా కొంత ఇబ్బంది కలిగించే విషయమే. ఇదే సీజన్‌లో శ్రేయాస్ అయ్యర్ ఇప్పటికే రెండుసార్లు జరిమానా కట్టి రూ.36 లక్షలు చెల్లించడం గమనార్హం. రూ. 14 కోట్లకు రిటైన్ చేసుకున్న ప్యాట్ కమిన్స్, తదుపరి మ్యాచ్‌లలో జట్టును సమయానికి ఓవర్లు వేయించేలా నడిపించాల్సి ఉంటుంది. రాబోయే మ్యాచ్‌లలో మళ్ళీ ఈ పొరపాటు జరిగితే జరిమానా పెరగడమే కాకుండా డీమెరిట్ పాయింట్లు వచ్చే ప్రమాదం ఉంది. ఇప్పటికే ఓటమితో డీలా పడ్డ కావ్య మారన్ సేన, ఈ నిబంధనల విషయంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# అర్ధరాత్రి 1:30కు హార్దిక్ ప్రాక్టీస్

ఈ ఐపీఎల్ సీజన్ ముంబై ఇండియన్స్ ఏ మాత్రం కలిసిరాలేదు. వరుస మ్యాచ్ లల్లో ఓటమి పాలైన ఈ మోస్ట్ సక్సెస్ ఫుల్ టీమ్.. ఇప్పటికే ప్లేఆఫ్స్ నుంచి అవుట్ అయింది. దానికి తోడు కేప్టెన్ హార్దిక్ పాండ్యా వివాదాల్లో చిక్కుకున్నాడు. నడుం నొప్పి, జట్టు యాజమాన్యంతో విభేదాలు, కెప్టెన్సీ విషయంలో విమర్శలు.. ఇలా ముప్పేట దాడిని ఎదుర్కొంటోన్నాడు.నడుం నొప్పితో ఐపీఎల్ లో మిగిలిన మ్యాచ్ లకు దూరం అవొచ్చనే వార్తలకు తాజాగా చెక్ పెట్టాడు హార్దిక్ పాండ్యా. తన తాజా వీడియోతో వాటన్నింటికీ ఫుల్ స్టాప్ పెట్టాడు. ధర్మశాల వేదికగా గురువారం పంజాబ్ కింగ్స్‌తో జరగనున్న మ్యాచ్‌కు ముందు.. తాను పూర్తి ఫిట్‌నెస్‌తో ఉన్నాని నిరూపించుకునే ప్రయత్నం చేస్తోన్నాడు. ముంబైలో అర్ధరాత్రి 1:30 గంటలకు నెట్ సెషన్స్ లో కనిపించాడు హార్దిక్. బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశాడు. తనదైన శైలిలో భారీ షాట్లు ఆడాడు. ముంబై ఇండియన్స్ ఆడిన చివరి రెండు మ్యాచ్‌లకు హార్దిక్ పాండ్యా నడుము నొప్పి కారణంగా దూరమయ్యాడు.

# వైభవ్ సూర్యవంశీకి ఏబీ డివిలియర్స్ ఛాలెంజ్!



భారత క్రికెట్లో ప్రస్తుతం సెన్సేషన్‌గా మారిన 15 ఏళ్ల యువ కెరటం వైభవ్ సూర్యవంశీ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ తరఫున అరంగేట్రం చేసినప్పటి నుంచి విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి దిగ్గజాల మధ్య కూడా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. అద్భుతమైన హిట్టింగ్ సామర్థ్యం ఉన్న వైభవ్ ప్రతిభను మైఖేల్ వాన్, అలిస్టర్ కుక్ వంటి మాజీలు కొనియాడారు. త్వరలోనే వైభవ్ భారత సీనియర్ జట్టులోకి వస్తాడని అంతా భావిస్తున్నారు.అయితే ఆర్సీబీ లెజెండ్ ఏబీ డివిలియర్స్ మాత్రం వైభవ్ సూర్యవంశీ భవిష్యత్తుపై భిన్నమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. స్టువర్ట్ బ్రాడ్, జోస్ బట్లర్ నిర్వహించిన 'ఫర్ ది లవ్ ఆఫ్ క్రికెట్' పాడ్‌కాస్ట్‌లో ఏబీ డివిలియర్స్ మాట్లాడుతూ.. వైభవ్ సూర్యవంశీ కెరీర్ సుదీర్ఘంగా సాగాలంటే అతను కేవలం టీ20లకు మాత్రమే పరిమితం కాకూడదని సూచించారు. "వైభవ్‌లో అద్భుతమైన ప్రతిభ ఉంది, కానీ అతను ఎక్కువ కాలం రాణించగలడా అనే దానిపై నాకు అనుమానం ఉంది" అని ఏబీ డివిలియర్స్ స్పష్టం చేశాడు.ఏబీడీ దృష్టిలో టీ20 క్రికెట్, టెస్ట్ క్రికెట్ మధ్య చాలా తేడా ఉంటుంది. వైభవ్ సూర్యవంశీ తనను తాను కేవలం టీ20 స్పెషలిస్ట్‌గా మార్చుకుంటే అతని కెరీర్ విజయవంతంగా సాగుతుందని.. కానీ వన్డేలు, టెస్టుల్లోకి అడుగుపెడితే మాత్రం కఠినమైన సవాళ్లు ఎదురవుతాయని హెచ్చరించాడు. టెస్ట్ క్రికెట్‌లో మానసిక, శారీరక దృఢత్వం చాలా అవసరమని.. అక్కడ ఎదురయ్యే అడ్డంకులను అధిగమించడం అంత సులభం కాదని ఆయన అభిప్రాయపడ్డాడు. "వైభవ్ సూర్యవంశీకి అన్ని రకాల షాట్లు ఆడే సత్తా ఉంది, కానీ టెస్ట్ క్రికెట్ ఆడేటప్పుడు అతను తనలోని కొత్త కోణాన్ని కనుగొనాల్సి ఉంటుంది. అది ఒక గంభీరమైన ప్రయాణం లాంటిది. అతను ఆ సవాళ్లను దాటుకుని తన దేశం తరఫున టెస్టులు ఆడాలని నేను కోరుకుంటున్నాను" అని డివిలియర్స్ ముగించాడు. మరి ఈ 15 ఏళ్ల వండర్ కిడ్,

## ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ కు

# నట్టికుమార్ రాజీనామా..

## కౌన్సిల్ తీరుపై విమర్శలు



తెలంగాణ ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ జాయింట్ సెక్రటరీ పదవికి నిర్మాత నట్టి కుమార్ రాజీనామా చేశారు. కేవలం పదవిని వదులుకోవడమే కాకుండా, కౌన్సిల్ పనితీరులోని లోపాలను ఎత్తిచూపుతూ లేఖ రాశారు. నట్టి కుమార్ తన రాజీనామా లేఖలో కౌన్సిల్ నిర్వహణపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. ముఖ్యంగా నిర్మాతలు, ఎగ్జిబిటర్ల మధ్య ఉండాల్సిన పర్సంటేజీ విధానం అమలులో కౌన్సిల్ పూర్తిగా విఫలమైందని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల చిన్న, మధ్యతరగతి నిర్మాతలు తీవ్రంగా నష్టపోతున్నారని, ఎగ్జిబిటర్ల ఆధిపత్యం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కౌన్సిల్ నిర్ణయాల్లో పారదర్శకత లేదని, కార్యవర్గ సభ్యులకు సమాచారం ఇవ్వకుండానే సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆయన విమర్శించారు.ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరగడం లేదని... ఆడిటింగ్, ఆర్థిక నిర్వహణలో జవాబుదారీతనం లోపించిందని నట్టి కుమార్ లేఖలో వెల్లడించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి కూడా తాను ఏమీ చేయలేనప్పుడు ఆ పదవిలో కొనసాగడం అర్థరహితమని ఆయన పేర్కొన్నారు. తన రాజీనామా తర్వాతైనా సభ్యులందరూ మేల్కొని, సంస్థను పారదర్శకంగా నడిపించాలని ఆయన కోరారు.

# అవతార్-3... ఓటీటీ స్ట్రీమింగ్ కు రెడీ!



జేమ్స్ కామెరూన్ తెరకెక్కించిన అవతార్-3 ఫైర్ అండ్ యాష్ గత ఏడాది డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సినిమా త్వరలో అంతర్జాతీయ ఓటీటీలోకి రానుంది. డిస్నీప్లస్ వేదికగా జూన్ 24వ తేదీన ఈ చిత్రం స్ట్రీమింగ్ కానుందని వెల్లడిస్తూ, నిర్మాణ సంస్థ పోస్టర్‌ను విడుదల చేసింది. అవతార్-3 చిత్రం థియేటర్లలో మంచి వసూళ్లను రాబట్టింది. వాస్తవానికి ఈ చిత్రం ఇప్పటికే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో రెంటల్ ప్రాతిపదికన అందుబాటులో ఉంది.

జూన్ 24వ తేదీ నుంచి సబ్‌స్క్రిప్షన్ ఉన్న వినియోగదారులకు ఎలాంటి అదనపు రుసుము చెల్లించాల్సిన అవసరం లేకుండా సినిమాను వీక్షించవచ్చు.

అవతార్-3 భారతదేశంలో జూన్ 24వ తేదీనే జియో హాట్‌స్టార్‌లో అందుబాటులోకి రానుందని తెలుస్తోంది. తెలుగు, హిందీ, తమిళం తదితర భాషల్లో ఈ సినిమా స్ట్రీమింగ్ కానుంది. భారతదేశంలో ఈ సినిమా ఓటీటీ విడుదలపై ప్రకటన రావాల్సి ఉంది.



## నోరా కిల్లింగ్ లుక్

# : కాసులు, నాణేలతో ఒళ్లంతా సింగారం

గ్లోబల్ డాన్సింగ్ సెన్సేషన్ నోరా ఫతేహి తన సరికొత్త ఫోటోషూట్‌తో ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. "నీ ఒళ్లు బంగారం కాను..!" అనేలా మెరిసిపోతున్న ఆ దివ్యమైన రూపం అభిమానుల కళ్లను తిప్పుకోనివ్వడం లేదు. భారతీయ సంప్రదాయ ఆభరణాలు... ఉత్తర ఆఫ్రికా సంస్కృతుల అరుదైన కలయికతో రూపొందించిన ఈ లుక్ నోరా కెరీర్‌లోనే అత్యంత ప్రయోగాత్మకమైన.. అందమైన ఫోటోషూట్‌లలో ఒకటిగా నిలుస్తోంది. ఈ ఫోటోషూట్ వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం ఒక -జల దేవత- రూపానికి ప్రాణం పోయడం. ఇందులో భాగంగా నోరా శరీరం నిండా బంగారు కాసులు, నాణేలతో కూడిన ఆభరణాల దుస్తులను డిజైన్ చేయించడం ఆసక్తిని కలిగించింది. ఈ గోల్డ్ జ్యువెలరీ ఈ బ్యూటీకి ఒక రాజసం ఉట్టిపడే భారతీయ సౌందర్యాన్ని అందించింది. నోరా నిజంగా ఒక దేవతలా వెలిగిపోతోంది. కేవలం భారతీయతకే పరిమితం కాకుండా.. ఈ లుక్‌లో నోరా తన మూలాలను కూడా ప్రతిబింబించింది. మొరాకోకు చెందిన -అమాజిగ్ బెర్బర్- సంస్కృతికి చెందిన బాడీ టాటూలను ఇందులో జోడించారు. ఈ టాటూలు, బంగారు ఆభరణాల కలయిక భారత్ - మొరాకో అనే రెండు భిన్నమైన ప్రపంచాల అద్భుతమైన సమ్మేళనంలా కనిపిస్తోంది. ఈ -ఫ్యూషన్- స్టైల్ నోరా ఫ్యాషన్ సెన్స్‌కు నిదర్శనంగా నిలుస్తోంది. నోరా ఫతేహి తన ఫిట్‌నెస్ - గ్రేస్‌తో ఈ లుక్‌కు పూర్తి న్యాయం చేసింది. కేవలం డ్యాన్స్‌లోనే కాదు.. ఫ్యాషన్ ప్రయోగాల్లోను తనే -క్వీన్- అని చాటుకుంది. సోషల్ మీడియాలో ఈ ఫోటోలు వైరల్ అవుతుండటంతో.. నెటిజన్లు నోరా అందానికి .. ఆ వినూత్న ఆలోచనకు ఫిదా అయిపోతున్నారు.





# స్టైల్‌లో తగ్గేదేలే..

## జెన్-జీ ఫ్యాషన్‌తో మెస్మరైజ్ చేస్తున్న మెగాస్టార్.. బాస్ సరికొత్త లుక్ వైరల్!

త్వరలో బాబీ కొల్లి దర్శకత్వంలో కొత్త సినిమా షూటింగ్ ప్రారంభం మెగాస్టార్ చిరంజీవి వయసును వెనక్కి నెడుతూ సరికొత్త లుక్‌తో అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. గతంలో కంటే మరింత స్లిమ్‌గా, ఎంతో ఉత్సాహంగా కనిపిస్తున్న ఆయన తాజా ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కఠినమైన క్రమశిక్షణ, నిరంతర శ్రమతో ఆయన తన ఫిట్‌నెస్‌ను ఎలా కాపాడుకుంటున్నారో ఈ లుక్ స్పష్టం చేస్తోంది. వ్యక్తిగతంగానూ ఆయనలోని ఆకర్షణ ఏమాత్రం తగ్గలేదని, యంగ్ లుక్‌తో అభిమానులను ఫిదా చేస్తున్నారని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి.ప్రస్తుత తరం ఫ్యాషన్‌కు ఏమాత్రం తీసిపోని విధంగా, జెన్-జీ ప్రేరణతో కూడిన ట్రెండీ దుస్తులను చిరంజీవి అలవోకగా ధరిస్తున్నారు. ఆయన స్టైల్ ఎప్పటికీ ప్రత్యేకమేనని నిరూపిస్తున్నారు. సమకాలీన డ్రెస్సింగ్ అయినా, మోడరన్ ఎస్తటిక్స్ అయినా.. ప్రతి లుక్‌ను 'బాస్' మాత్రమే క్యారీ చేయగల ప్రత్యేకమైన స్వాగ్‌తో ప్రదర్శిస్తున్నారు.ఒకవైపు తన లుక్‌తో వార్తల్లో నిలుస్తూనే, మరోవైపు తన తదుపరి సినిమా కోసం ఆయన సిద్ధమవుతున్నారు. త్వరలోనే దర్శకుడు బాబీ కొల్లితో చేయబోతున్న కొత్త సినిమా షూటింగ్‌లో చిరంజీవి పాల్గొననున్నారు. ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది.

# సిల్వర్ గౌనులో దేవకన్యలా ఊర్వశి రౌతేలా..

## కేన్స్‌లో మరోసారి తన మార్క్ చూపిన బ్యూటీ!



ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ 79వ ఎడిషన్ అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఫ్రాన్స్‌లోని ఫ్రెంచ్ రివేరాలో మే 12 నుంచి 23 వరకు జరిగే ఈ వేడుకకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ, ఫ్యాషన్ ప్రముఖులు హాజరయ్యారు. అలియా భట్, డెమీ మూర్ వంటి తారలు ప్రారంభోత్సవంలో తమ స్టైల్‌తో ఆకట్టుకోగా, బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా తనదైన ప్రత్యేకమైన డ్రెస్సింగ్ స్టైల్‌తో రెడ్ కార్పెట్‌పై ప్రధాన ఆకర్షణగా నిలిచారు.

ప్రారంభోత్సవం కోసం ఊర్వశి వియత్నాంకు చెందిన ఫ్యాషన్ లేబుల్ 'జోలీపోలీ' డిజైన్ చేసిన కస్టమ్ కౌచర్ గౌనును ఎంచుకున్నారు. లావెండర్ రంగు బేస్‌పై భారీ సిల్వర్ అలంకరణతో ఉన్న ఈ గౌను చూడగానే కట్టిపడేసింది. క్రిస్టల్స్, సీక్విన్స్, పూసలు, రాళ్ల వర్క్‌తో గౌను మొత్తం కేన్స్ లైట్ల వెలుగులో తళతళా మెరిసింది. మత్స్యకన్య ఆకారాన్ని పోలి ఉన్న ఈ గౌను ఆమె అందాన్ని రెట్టింపు చేసింది.

ఈ డ్రెస్ ప్రత్యేకతల్లో కార్సెట్ తరహాలో ఉన్న బాడీస్ ఒకటి. గౌనుపై శిల్పం చెక్కినట్టుగా వెండి ఎంబ్రాయిడరీతో సున్నితమైన డిజైన్లు ఉన్నాయి. స్వీట్‌హార్ట్ నెక్లైన్‌తో పాటు భుజాల వద్ద ఉన్న అలంకరణలు డ్రెస్‌కు మరింత ఆకర్షణను తెచ్చిపెట్టాయి. పొడవైన కేప్ స్లీవ్స్, వాటికి వేలాడుతున్న క్రిస్టల్ టాసెల్స్... వెండి రెక్కలు తొడుక్కున్నట్టుగా ఆకర్షించాయి.

"ఐసీ సిల్వర్" థీమ్‌కు తగ్గట్టుగానే ఊర్వశి ఆభరణాలను ధరించారు. స్టేట్‌మెంట్ చోకర్ నెక్లెస్, దానికి సరిపోయే చెవిపోగులు, బ్రేస్‌లెట్‌తో పాటు జుట్టు ముడి మధ్యలో పక్షి ఆకారంలో ఉన్న మాంగ్ టిక్కా తరహా తల ఆభరణం అందరి దృష్టినీ ఆకర్షించింది. గౌను మొత్తం ఒకే రంగులో ఉన్నప్పటికీ, ఆమె చేతిలో పట్టుకున్న రంగురంగుల రాళ్లు, అద్దాలతో పొదిగిన బాక్స్ క్లచ్ ప్రత్యేకంగా నిలిచింది. ఇక పూర్తి గ్లామ్ మేకప్‌తో ఊర్వశి మరింత ప్రకాశవంతంగా కనిపించారు. సిల్వర్ షిమ్మర్ ఐస్, నిగనిగలాడే పెదవులు, ముఖానికి ఫ్రేమ్‌లా ఉన్న హెయిర్‌స్టైల్‌తో తన లుక్‌ను పూర్తి చేశారు.

# ఈ నెల 23న భోపాల్ లో 'పెద్ది' రీసౌండ్ ఖాయం!



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న భారీ చిత్రం 'పెద్ది' నుంచి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న అప్‌డేట్ వచ్చేసింది. సినిమా ప్రమోషన్లకు ఒక గ్రాండ్ మ్యూజికల్ ఈవెంట్‌తో కిక్ ఇచ్చేందుకు చిత్రబృందం సిద్ధమైంది. ఈ మేరకు మే 23న మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు అధికారికంగా ప్రకటించింది.

'సౌండ్ ఆఫ్ పెద్ది' పేరుతో జరగనున్న ఈ ఈవెంట్‌లో భాగంగా సినిమాలోని ఒక ప్రత్యేక గీతాన్ని పరిచయం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆకర్షణగా సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ నిలవనున్నారు. ఆయన ఈ వేదికపై లైవ్ పెర్ఫార్మెన్స్ ఇవ్వనున్నట్లు మేకర్స్ తెలిపారు. దీంతో ఈ ఈవెంట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాలో రామ్ చరణ్‌కు జోడీగా జాన్వీ కపూర్ నటిస్తోంది. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్‌కుమార్‌తో పాటు జగపతి బాబు, బొమన్ ఇరానీ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ స్పష్టం చేసింది. భోపాల్ ఈవెంట్‌తో సినిమా ప్రచార కార్యక్రమాలు ఊపందుకుంటాయని ఫ్యాన్స్ భావిస్తున్నారు.కాగా, మే 18న పెద్ది ట్రైలర్ రిలీజ్ అవుతున్న సంగతి తెలిసిందే. ముంబైలో పెద్ది ట్రైలర్ లాంచ్ ఈవెంట్ గ్రాండ్ గా నిర్వహించనున్నారు. దీంతో ఈ చిత్రం ప్రమోషన్స్ అధికారికంగా ప్రారంభం కానున్నాయి.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com